# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 18-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:98 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## జగన్ సహా 100 మందికే అనుమతి

పల్నాడు జిల్లా సత్తెనపల్లి రూరల్ మండలం రెంటపాల గ్రామంలో రేపు జరగనున్న వైసీపీ కార్యకర్త నాగ మల్లేశ్వరరావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆ పార్టీ అధినేత జగన్ హాజరుకానున్నారు. అయితే, ఈ కార్యక్రమానికి భద్రతా కారణాల దృష్ట్యా జగన్ తో సహా కేవలం వంద మందికి మాత్రమే అనుమతి ఇస్తున్నట్లు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు వెల్లడించారు.జగన్ పర్యటనకు అనుమతి కోరుతూ సత్తెనపల్లి వైసీపీ ఇన్‌చార్జి సుధీర్ భార్గవ్ రెడ్డి పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారు.

## 100 అణ్వాయుధాలు పోగేస్తున్న చైనా..

చైనా తన అణ్వాయుధ సంపత్తిని ప్రమాదకర స్థాయిలో వేగంగా విస్తరించుకుంటోందని అంతర్జాతీయ ఆయుధ పర్యవేక్షణ సంస్థ 'స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్' (సిప్రి) తన తాజా నివేదికలో వెల్లడించింది. పాకిస్థాన్‌పై భారత్ స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగిస్తున్నప్పటికీ ఇరు దేశాల మధ్య ఇటీవల చోటుచేసుకున్న సైనిక ఘర్షణలు అణు సంక్షోభానికి దారితీసే ప్రమాదాన్ని సృష్టించాయని సిప్రి హెచ్చరించింది.సిప్రి నిన్న విడుదల చేసిన నివేదిక ప్రకారం చైనా వద్ద ప్రస్తుతం 600..

## బీసీ బిల్లు కోసం కేంద్రంపై
# ఒత్తిడి తేవాలి

- జూలై 17న రైల్ రోకోకు పిలుపునిచ్చిన కవిత
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని ధీమా
- కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్



## ఏపీ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులను
# దెబ్బతీస్తుంది



### గోదావరి-బనకచర్ల వివాదం: అన్ని పార్టీల ఎంపీలతో నేడు సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ

- గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చకు తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వ సమావేశం
- సాయంత్రం 4 గంటలకు జరగనున్న భేటీకి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథి
- కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు గౌరవ అతిథులుగా ఆహ్వానం
- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, మజ్లిస్ ఎంపీలందరికీ లేఖలు, ఫోన్లు చేసిన ప్రభుత్వం
- ఏపీ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులను దెబ్బతీస్తుందని మంత్రి ఉత్తమ్ ఆందోళన

హైదరాబాద్,జూన్17,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై అనుసరించాల్సిన తదుపరి వ్యూహంపై చర్చించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంపీలతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశం సాయంత్రం 4 గంటలకు జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు.ఈ కీలక భేటీకి రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు ఆహ్వానాలు పంపామని, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల ఎంపీలకు వ్యక్తిగతంగా ఫోన్లు చేసి సమావేశానికి రావాల్సిందిగా కోరినట్లు ఆయన వివరించారు.

## ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్'తో
# పెరిగిన ఉద్రిక్తతలు

- ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న యుద్ధం
- టెహ్రాన్‌లోని భారతీయుల కోసం హెల్ప్‌లైన్ ఏర్పాటు
- ఐదో రోజూ కొనసాగుతున్న ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులు
- మధ్యప్రాచ్యంలో అమెరికా సైనిక బలగాల పెంపు



## తెలంగాణలో ఫోన్ ట్యాంపింగ్ అంశంలో
# మరో మలుపు

- వైసీపీ హయాంలో షర్మిల ఫోన్లు ట్యాప్ అయినట్లు గుర్తింపు
- కోడ్ భాష వాడి సంభాషణలు రికార్డ్ చేశారని ఆరోపణ
- వివరాలు ఎప్పటికప్పుడు జగన్‌కు చేరవేశారని సమాచారం



## కేటీఆర్ అంటే
# ఒక మహాశక్తి...

- కేటీఆర్ పై రేవంత్ కక్షసాధింపులకు పాల్పడుతున్నారన్న హరీశ్
- ఎన్ని కేసులు పెట్టినా కేటీఆర్ తలవంచరని వ్యాఖ్య
- తెలంగాణ మొత్తం కేటీఆర్ వెనుక ఉందన్న హరీశ్

హైదరాబాద్,జూన్17,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకోవడానికే కేటీఆర్ పై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కేటీఆర్ అంటే ఒక వ్యక్తి కాదని... ఒక శక్తి అని అన్నారు. కక్షసాధింపుల్లో భాగంగానే కేటీఆర్ పై తప్పుడు కేసులు మోపి, విచారణ పేరుతో తిప్పుతున్నారని హరీశ్ రావు విమర్శించారు.



## తెలంగాణకు మరో 7 కొత్త నవోదయ
# విద్యాలయాలు మంజూరు




- డిసెంబర్ 2024 ఆమోదం, తాజాగా అధికారిక ఉత్తర్వులు
- మొత్తం నవోదయాల సంఖ్య 16కు పెరుగుదల
- భద్రాద్రి, జగిత్యాల, మహబూబ్‌నగర్, మేడ్చల్, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఏర్పాటు
- జులై 14 నుంచి తరగతుల ప్రారంభానికి ప్రణాళిక

హైదరాబాద్,జూన్17,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఊతమిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రానికి కొత్తగా మరో ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలను (జేఎన్‌వీ) మంజూరు చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను సోమవారం జారీ చేసింది. గత ఏడాది డిసెంబర్‌లోనే ఈ కొత్త విద్యాలయాల ఏర్పాటుకు సూత్రప్రాయంగా ఆమోదం లభించినప్పటికీ, ఇప్పుడు పరిపాలనాపరమైన అనుమతులు ఖరారయ్యాయి. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో నాణ్యమైన విద్య మరింత మంది విద్యార్థులకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి అందుబాటులోకి రానుంది.కేంద్రం తాజాగా మంజూరు చేసిన ఏడు నవోదయ విద్యాలయాలను భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, మహబూబ్‌నగర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం తెలంగాణలో కరీంనగర్, కుమురంభీం ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, నల్గొండ, కామారెడ్డి, వరంగల్, రంగారెడ్డి, సిద్దిపేట, ఖమ్మం జిల్లాల్లో కలిపి మొత్తం 9 నవోదయ విద్యాలయాలు ఉన్నాయి. ఈ కొత్త వాటితో కలిపి రాష్ట్రంలో జేఎన్‌వీల సంఖ్య 16కు చేరుతుంది.

## నేటి నుండి ఆన్‌లైన్‌లో శ్రీవారి
# ఆర్జిత సేవా టికెట్లు

- సెప్టెంబర్ నెలకు శ్రీవారి దర్శనం, వసతి కోటా విడుదల తేదీల ప్రకటన
- జూన్ 21న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఇతర సేవా టికెట్ల విడుదల
- జూన్ 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు, గదుల బుకింగ్
- టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌లోనే టికెట్లు బుక్ చేసుకోవాలని సూచన
- ఆగస్టు నెల సేవల కోటా జూన్ 25న విడుదల



జూన్17,(నిజం చెపుతాం) తిరుమల శ్రీవారి భక్తులకు ముఖ్యమైన సమాచారం. సెప్టెంబర్ నెలకు సంబంధించిన శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు మరియు వసతి గదుల కోటా విడుదల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సోమవారం ప్రకటించింది. భక్తులు ఈ తేదీలను గమనించి, తదనుగుణంగా తమ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తితిదే సూచించింది.శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు మరియు వసతికి సంబంధించిన టికెట్లను కేవలం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ https://ttdev-asthanams.ap.gov.in ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని, ఇతర అనధికారిక వెబ్‌సైట్లు లేదా మధ్యవర్తులను ఆశ్రయించవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు విజ్ఞప్తి చేసింది.



## రైలుకు ఎదురెళ్లి ప్రేమజంట
# ఆత్మహత్య

- పెద్దలు ఒప్పుకోలేదని ప్రేమజంట ఆత్మహత్య
- మృతులు జనగామ జిల్లా నమిలిగొండ వాసులు
- కులాలు వేరు కావడమే పెళ్లికి అడ్డంకి
- భువనగిరి శివారులోని అనంతారం రైల్వే వంతెన సమీపంలో రైలుకింద పడి ఆత్మహత్య

## అక్రమ నిర్మాణాలను సీజ్ చేయాలని
# సర్క్యులర్ జారీ




### హైకోర్టు అక్షింతలతో అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం

- సర్క్యులర్ జారీ చేసిన జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్
- అక్రమ నిర్మాణాల్లో ఎవరైనా ఉంటే మూడు రోజుల్లో ఖాళీ చేయాలని సూచించాలన్న కమిషనర్
- భవనంలోని ప్రవేశ, బయటకు వెళ్లే దారులను ఎర్రటి రంగు రిబ్బన్‌తో మూసివేయాలని ఆదేశం

హైదరాబాద్,జూన్17,(నిజం చెపుతాం) నగరంలో అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్రమ నిర్మాణాలపై హైకోర్టు చేసిన తీవ్ర వ్యాఖ్యల నేపథ్యంలో ఇకపై అక్రమ నిర్మాణాలు, అనుమతి తీసుకున్న ప్లాన్‌ను ఉల్లంఘించి నిర్మించే భవనాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది.

అక్రమ నిర్మాణాలను సీజ్ చేయాలని సర్క్యులర్ జారీ చేశారు. ఇందుకు సంబంధించి ప్రామాణిక విధి విధానాలు విడుదల చేశారు. జీహెచ్ఎంసీ చట్టం 1955, సెక్షన్ 461 %-% ఏ, టీజీ %-% బీపాస్ నిబంధనల ప్రకారం సంక్రమించిన అధికారాల ప్రకారం భవనాలు సీజ్ చేసే అవకాశం ఉందని సర్క్యులర్‌లో పేర్కొన్నారు. అక్రమ/తీసుకున్న అనుమతిని ఉల్లంఘిస్తూ చేపట్టిన నిర్మాణాల్లో ఇప్పటి వరకు ఎవరైనా ఉంటే మూడు రోజుల్లో ఖాళీ చేయాలని సూచించాలని తెలిపారు. భవనంలోని ప్రవేశ, బయటకు వెళ్లే దారులు, మెట్లు, లిఫ్టులు, ర్యాంపులను ఎర్రటి రంగు రిబ్బన్‌తో మూసివేయాలని పేర్కొన్నారు.

# తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ అంశంలో మరో మలుపు.

తెలంగాణలో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్‌కు గురైనట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఇప్పటికే గుర్తించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేరు కూడా చేరినట్లు తెలుస్తోంది. ఏపీలో వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో షర్మిల మొబైల్ ఫోన్లను అత్యంత రహస్యంగా ట్యాప్ చేసినట్లు సమాచారం. ఇందుకోసం ప్రత్యేకంగా కోడ్ భాషను కూడా ఉపయోగించినట్లు తెలుస్తోంది. షర్మిల వాయిస్ సంభాషణలను రికార్డు చేయడమే కాకుండా, ఆమె ఎవరెవరితో మాట్లాడుతున్నారనే వివరాలను ఎప్పటికప్పుడు ఆమె సోదరుడి (జగన్)కి చేరవేసినట్లు ఆరోపణలున్నాయి. షర్మిల ఎవరితో సంప్రదింపులు జరుపుతున్నారనే దానిపై నిశితంగా నిఘా పెట్టినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. అంతేకాకుండా, షర్మిలకు సన్నిహితంగా ఉండే కొందరిని ఓ సీనియర్ పోలీస్ అధికారి పిలిపించి హెచ్చరించినట్లు కూడా గుర్తించారు. తన ఫోన్లు ట్యాప్ అవుతున్నాయన్న విషయాన్ని షర్మిల అప్పట్లోనే పసిగట్టినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై ఆమె వద్ద కీలక ఆధారాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అంశానికి సంబంధించి పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

# గోదావరి-బనకచర్ల వివాదం: అన్ని పార్టీల ఎంపీలతో సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ

సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, “ట్రైబ్యునల్ తీర్పులకు, చట్టాలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును చేపట్టాలని చూస్తోంది. ఈ విషయంపై మేము ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి మా అభ్యంతరాలను తెలియజేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను కూడా కేంద్రానికి లేఖలు రాశాం. కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిసి ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రజల నీటి హక్కులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వివరించాం” అని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) వద్ద ఉన్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన ప్రీఫీజబిలిటీ నివేదికను తిరస్కరించాలని కేంద్రాన్ని కోరినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. “ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుంది. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకుగాను ఎంపీలందరి అభిప్రాయాలను తీసుకోవాలని నిర్ణయించాం. అందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశాం” అని ఆయన స్పష్టం చేశారు.

# జూలై 17న రైల్ రోకోకు పిలుపునిచ్చిన కవిత

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీలందరూ ఈ విషయంలో చైతన్యవంతులు కావాలని ఆమె పిలుపునిచ్చారు. బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే, పదవులు వాటంతటవే బీసీ బిడ్డల కాళ్ల దగ్గరకు వస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కామారెడ్డిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించిన డిక్లరేషన్‌ను సాధించేంత వరకు పోరాడుతామని ఆమె అన్నారు. మెదక్ జిల్లాలో “కామారెడ్డి డిక్లరేషన్ – రాజ్యాంగబద్ధంగా 42 శాతం రిజర్వేషన్ల సాధన” అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి కవిత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇది రాజకీయ వేదిక కాదని, మానవ హక్కుల వేదిక అని ఆమె ఈ సందర్భంగా వ్యాఖ్యానించారువిద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు వేర్వేరుగా రిజర్వేషన్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు బిల్లును ఢిల్లీకి పంపామని, ఇక తమకేమీ సంబంధం లేదన్నట్లుగా మాట్లాడుతున్నారని ఆమె విమర్శించారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్కరోజైనా బీసీ బిల్లు గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడారా అని ఆమె ప్రశ్నించారు. బీసీ బిల్లు ఆమోదం పొందితే బీసీలకు ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు, తగినన్ని నిధులు వస్తాయని కవిత అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో చిత్తశుద్ధి కొరవడిందని ఆమె ఆరోపించారు. బీసీ బిల్లును సాధించేందుకు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకురావాలని కవిత కోరారు. ఈ బిల్లు ఆమోదం కోసం ఒత్తిడి పెంచే వ్యూహంలో భాగంగా జూలై 17వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా రైల్ రోకో కార్యక్రమాన్ని చేపడతామని ఆమె ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం తేల్చకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని చూస్తోందని కవిత ఆరోపించారు. ఒకవేళ బీసీలకు సరైన రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు నిర్వహిస్తే, వాటిని అడ్డుకుంటామని ఆమె హెచ్చరించారు.

# ఇరాన్ నుంచి అర్మేనియాకు 110 మంది భారతీయ విద్యార్థులు.. రేపు ఢిల్లీకి

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చడంతో టెహ్రాన్‌లోని తమ పౌరులను సురక్షితంగా స్వదేశానికి తరలించే ప్రక్రియను భారత ప్రభుత్వం ప్రారంభించింది. ఇప్పటికే 110 మంది భారతీయులతో కూడిన మొదటి బృందం ఇరాన్ నుంచి అర్మేనియాకు క్షేమంగా చేరుకుంది. వీరంతా రేపు (జూన్ 18) ప్రత్యేక విమానంలో ఢిల్లీకి రానున్నారు. గతవారం ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ ‘ఆపరేషన్ రైజింగ్ లయన్’ పేరిట దాడులు ప్రారంభించినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకుండా నిరోధించడానికే ఈ ముందస్తు దాడులు చేశామని ఇజ్రాయెల్ పేర్కొంది. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై క్షిపణులు, డ్రోన్లతో దాడులకు దిగుతోంది. ఈ ఘర్షణ నేటితో ఐదో రోజుకు చేరుకుంది. ఇరాన్ దాడుల్లో ఇజ్రాయెల్ నగరాలు, పట్టణాల్లో 20 మందికి పైగా మరణించగా, వందల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారని సమాచారం. ఈ పరిణామాలు మధ్యప్రాచ్యంలో సుదీర్ఘకాలం పాటు ఘర్షణలు కొనసాగే అవకాశముందన్న ఆందోళనలను పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో, టెహ్రాన్‌లో నివసిస్తున్న భారతీయులు వెంటనే నగరాన్ని ఖాళీ చేసి, రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని భారత ప్రభుత్వం సూచించింది. టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం అత్యవసర పరిస్థితుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు ం989010144557బీ ం989128109115బీ ం989128109109 ఏర్పాటు చేసింది. అంతకుముందు, శనివారం (14న) టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం కూడా 24 గంటల అత్యవసర హెల్ప్‌లైన్‌ను (ం972 54-7520711, ం972 54-3278392, ఈమెయిల్: %ఎశీఅం f.వశీఖ-జఱఅజఏఎముు.స్త్రశీజ.అఅ%) ఏర్పాటు చేసి, భారత పౌరులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

# కేటీఆర్ అంటే ఒక మహాశక్తి: హరీశ్ రావు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకోవడానికే కేటీఆర్ పై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కేటీఆర్ అంటే ఒక వ్యక్తి కాదని... ఒక శక్తి అని అన్నారు. కక్షసాధింపుల్లో భాగంగానే కేటీఆర్ పై తప్పుడు కేసులు మోపి, విచారణ పేరుతో తిప్పుతున్నారని హరీశ్ రావు విమర్శించారు. రేవంత్ పాలనలో తాము దగ్గినా, తుమ్మినా కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. ఎన్ని కేసులు పెట్టినా తలవంచే వ్యక్తి కేటీఆర్ కాదని... తెలంగాణ మొత్తం తన వెనుక నిలబడ్డ మహాశక్తి అని అన్నారు. కేటీఆర్ కు లక్షలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు అండగా ఉన్నారని... కేటీఆర్ ను ముట్టుకున్నవారు భస్మమవుతారని హెచ్చరించారు.

# భువనగిరిలో ఘోరం: రైలుకు ఎదురెళ్లి ప్రేమజంట ఆత్మహత్య

పెళ్లి చేసుకుని కలిసి బతకాలనుకున్న వారి ఆశలు అడియాసలయ్యాయి. కులాంతర వివాహానికి కుటుంబ సభ్యులు నిరాకరించడంతో మనస్తాపం చెందారు. కలిసి బతకలేకపోయినా, కలిసి చనిపోవాలని నిర్ణయించుకున్నారు. రైలుకు ఎదురెళ్లి తనువులు చాలించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిందీ ఘటన. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నమిలిగొండ గ్రామానికి చెందిన కొటె వినయ్‌కుమార్ (25), అదే గ్రామానికి చెందిన శ్రుతి (23) చిన్నప్పటి నుంచి ఒకరికొకరు తెలుసు. పక్కపక్క ఇళ్లలో నివసించే వీరి స్నేహం కాలక్రమేణా ప్రేమగా మారింది. గత ఐదేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. శ్రుతి ఇంజినీరింగ్ పూర్తిచేసి హైదరాబాద్‌లో తన సోదరి వద్ద ఉంటూ ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా, వినయ్‌కుమార్ డిగ్రీ చదివి జనగామలోని ఓ ప్రైవేటు బ్యాంకులో పనిచేస్తున్నాడు. జీవితాంతం కలిసి ఉండాలని నిర్ణయించుకున్న వినయ్, శ్రుతి తమ పెళ్లి విషయాన్ని ఇరు కుటుంబాల పెద్దలకు తెలియజేశారు. అయితే, వారి కులాలు వేర్వేరు కావడంతో పెద్దలు ఈ వివాహానికిససేమిరా అన్నారు. దీనికితోడు శ్రుతికి ఆమె కుటుంబ సభ్యులు వేరే పెళ్లి సంబంధాలు చూడటం ప్రారంభించడంతో మనస్తాపానికి గురయ్యారు. నేపథ్యంలో ఆదివారం హైదరాబాద్‌లో కలుసుకున్న వినయ్, శ్రుతి అక్కడి నుంచి భువనగిరికి చేరుకున్నారు. అదే రోజు రాత్రి సుమారు 8 గంటల సమయంలో భువనగిరి శివారులోని అనంతారం రైల్వే వంతెన సమీపంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళుతున్న రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. రైలు లోకోపైలట్ అందించిన సమాచారంతో రైల్వే పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాల కోసం గాలించారు. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో ఛిద్రమైన వారి మృతదేహాలను గుర్తించారు. ఘటనా స్థలంలో పంచనామా నిర్వహించగా శ్రుతి హ్యాండ్‌బ్యాగ్‌లో ఆమె ఆధార్ కార్డు, పనిచేస్తున్న కంపెనీ గుర్తింపు కార్డు లభ్యమయ్యాయని పోలీసులు పేర్కొన్నారు. వారి సెల్‌ఫోన్లు కూడా పూర్తిగా ధ్వంసమయ్యాయి. లభించిన గుర్తింపు కార్డుల ఆధారంగా మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి జనరల్ ఆసుపత్రికి తరలించారు. శ్రుతి తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు కాగా, పెద్ద కుమార్తెకు వివాహం జరిపించారు. సోమవారం పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం వినయ్, శ్రుతి మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే జీఆర్పీ ఇన్‌ఛార్జి కృష్ణారావు వెల్లడించారు. ఈ ఘటన ఇరు గ్రామాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

# హైకోర్టు అక్షింతలతో అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం

అక్రమ నిర్మాణాలను సీజ్ చేయాలని సర్క్యులర్ జారీ చేశారు. ఇందుకు సంబంధించి ప్రామాణిక విధి విధానాలు విడుదల చేశారు. జీహెచ్ఎంసీ చట్టం 1955, సెక్షన్ 461 %-% ఏ, టీజీ %-% బీపాస్ నిబంధనల ప్రకారం సంక్రమించిన అధికారాల ప్రకారం భవనాలు సీజ్ చేసే అవకాశం ఉందని సర్క్యులర్‌లో పేర్కొన్నారు. అక్రమ/తీసుకున్న అనుమతిని ఉల్లంఘిస్తూ చేపట్టిన నిర్మాణాల్లో ఇప్పటి వరకు ఎవరైనా ఉంటే మూడు రోజుల్లో ఖాళీ చేయాలని సూచించాలని తెలిపారు. భవనంలోని ప్రవేశ, బయటకు వెళ్లే దారులు, మెట్లు, లిఫ్టులు, ర్యాంపులను ఎర్రటి రంగు రిబ్బన్‌తో మూసివేయాలని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాల విషయంలో అధికారుల వైఖరిపై నిన్న హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. భవన నిర్మాణాలు పూర్తయ్యేంత వరకు అధికారులు ఏం చేస్తున్నారని, ఆ సమయంలో కళ్లు మూసుకుని వ్యవహరిస్తారా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఓ భవన నిర్మాణదారుడు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రాంతాల వారీగా పర్యవేక్షణకు అధికారులు ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణాలు ఎలా సాధ్యమవుతున్నాయని హైకోర్టు ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్లనే అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని హైకోర్టు అభిప్రాయపడింది. అక్రమ నిర్మాణాలపై హైకోర్టు సీరియస్ వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఇకపై కఠినంగా వ్యవహరించాలని జీహెచ్ఎంసీ అధికారులు నిర్ణయానికి వచ్చారు.

# ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలి: పొంగులేటి

**- ధరణి పోర్టల్ వల్ల ప్రతి గ్రామంలో భూ సమస్యలు ఉన్నాయన్న పొంగులేటి**
**- భూ భారతి చట్టం ద్వారా సమస్యలకు పరిష్కారం చూపాలని సూచన**
**- ప్రజాపాలన లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలన్న మంత్రి**

– గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ కారణంగా రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో వందలాది కుటుంబాలు తీవ్ర భూ సమస్యలతో సతమతమవుతున్నాయని, తెలంగాణ సమాజంలో భూమి అత్యంత కీలకమైన అంశమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటినీ ‘భూ భారతి’ చట్టం ద్వారా పరిష్కరించాలని ఆయన జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈరోజు సచివాలయంలో పలువురు నూతన కలెక్టర్లు, అధికారులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ధరణి పోర్టల్‌తో తలెత్తిన చిక్కుల వల్ల రైతులు, ప్రజలు పడిన కష్టాలకు చరమగీతం పాడాలన్నారు. ‘భూ భారతి’, రెవెన్యూ సదస్సుల ద్వారా వస్తున్న దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాబోయే రెండు నెలలు రెవెన్యూ శాఖకు చాలా కీలకమైనవని, భూ సమస్యల పరిష్కారానికి నిర్దేశించిన ఆగస్టు 15వ తేదీ నాటికి చట్టబద్ధమైన అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన మొదలై సుమారు ఏడాదిన్నర కావస్తోందని మంత్రి గుర్తుచేశారు. ఎవరూ ఊహించని రీతిలో భూ సమస్యలను పరిష్కరిస్తూ, సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం రూపొందించిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాల్సిన బృహత్తర బాధ్యత కలెక్టర్లపై ఉందని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా కలెక్టర్లు కూడా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మంత్రిని కలిసిన వారిలో కొత్తగా నియమితులైన సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య, సిద్దిపేట కలెక్టర్ హైమావతి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, నిజామాబాద్ కలెక్టర్ వినయకృష్ణారెడ్డితో పాటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ స్పెషల్ సెక్రటరీ రాజీవ్‌గాంధీ హనుమంత్ ఉన్నారు.

# ఆరోగ్య శాఖపై రూ.6,500 కోట్ల అప్పులు మిగిల్చారు: ఏపీ ఆరోగ్య మంత్రి సత్యకుమార్

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని ఇతర వ్యవస్థలతో పాటు ఆరోగ్య వ్యవస్థను కూడా పూర్తిగా నిర్వీర్యం చేసి భ్రష్టు పట్టించారని ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించారని, అందుకే ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారని ఆయన వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం దివాళా తీసిన ఆర్థిక వ్యవస్థను వారసత్వంగా ఇవ్వడమే కాకుండా, ఆరోగ్య రంగంపై కూడా సుమారు రూ.6,500 కోట్ల మేర అప్పుల భారాన్ని మోపిందని ఆరోపించారు. గత ప్రభుత్వం మిగిల్చిన అప్పుల గురించి మంత్రి సత్యకుమార్ వివరిస్తూ, “ఆరోగ్యశ్రీ పథకం కింద చెల్లించాల్సిన బకాయిలు రూ.2,500 కోట్లు, మందుల సరఫరా సంస్థలకు ఇవ్వాల్సినవి రూ.1,000 కోట్లు ఉన్నాయి. వీటితో పాటు వైద్య కళాశాలల నిర్మాణ పనులకు సంబంధించి రూ.700 కోట్లు, నాడు-నేడు కార్యక్రమం కింద మరో రూ.400 కోట్ల అప్పులు కూడా మిగిల్చి వెళ్లారు” అని తెలిపారు. ఇన్ని అప్పులతో ఆరోగ్య వ్యవస్థను గందరగోళంలో పడేశారని ఆయన మండిపడ్డారు. అయితే, తాము అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే వైద్య ఆరోగ్య రంగంలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చామని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. “మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, అవసరమైన మానవ వనరుల సిబ్బంది నియామకం చేపట్టడం ద్వారా ప్రాథమిక ఆరోగ్య పరిరక్షణను బలోపేతం చేశాం. ముఖ్యంగా, జాతీయ ఆరోగ్య మిషన్ (నేషనల్ హెల్త్ మిషన్) కింద రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 రకాల పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయి” అని ఆయన వివరించారు. వివిధ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల పనితీరును మెచ్చిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రోత్సాహకంగా రూ.100 కోట్లను విడుదల చేసిందని ఆయన వెల్లడించారు. “కేవలం ఏడాది కాలంలోనే ఆరోగ్య శాఖలో ఇంతటి సానుకూల మార్పును తీసుకురాగలిగాం. శాఖను పూర్తిగా గాడిన పెట్టేందుకు, ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది” అని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు.

# నకిరేకల్ లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గం


**- అధ్యక్షుడు: రేపాల సతీష్( వి6 రిపోర్టర్)**



నకిరేకల్ జూన్ 17( నిజం చెపుతాం) నకిరేకల్ పట్టణం లయన్స్ క్లబ్ కు 2025.26 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షునిగా నకిరేకల్ %జ%6 వెలుగు పేపర్ సీనియర్ రిపోర్టర్ రేపాల సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ని మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కార్యవర్గాన్ని అభినందించి శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో నకిరేకల్ లయన్స్ క్లబ్ పాలకవర్గం గౌరవ సభ్యులు ఉన్నారు

# ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీకి ఆ దేశాలు ఇచ్చిన డిఇఓ కి కృతజ్ఞతలు

**- సంస్థాన్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు సింగం కృష్ణ**




సంస్థాన్ నారాయణపురం,జూన్17,(నిజం చెపుతాం):ప్రైవేటు పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ సంస్థాన్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు సింగం కృష్ణ.యాదాద్రి భువనగిరి జిల్లాలలోని వివిధ మండలాల లో ఉన్న ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న స్థానిక వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజులో రాయితీ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె సత్యనారాయణ, ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆదేశాలు జారీ చేసిన జిల్లా విద్యాధికారి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల అమ్మకాలను,ఇష్టానుసారంగా చేస్తున్న ఫీజుల వసూలుని అరికట్టాలని,ప్రభుత్వ నియమ నిబంధనలు పూర్తిగా అమలు చేయాలని,పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వా నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని సింగం కృష్ణ కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్



నకిరేకల్ జూన్ 17 ( నిజంచెపుతాం) మంగళవారం తాళ్ల వెల్లంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త దొడ్డి కిష్టయ్య మృతి చెందడంతో వారి మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించి దాన సంస్కారాలకు 5000/-రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీలి ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో తాళ్ల వెల్లంల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చికిలమెట్ల సైదులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగు చంద్రమౌళి చికిలమెట్ల పెద్దలు బక్కయ్య దొడ్డి రవి దొడ్డి ముత్తయ్య దొడ్డి సైదులు ఎస్ కే సలీం దొడ్డి బిక్షం శ్రీను శ్రీనివాస్ సురేష్ ప్రసాద్ ఈశ్వరయ్య రామలింగయ్య శంకర్ సదానందం

# తుర్క కాశ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అమీర్ అలీ ఖాన్ కి వినతి పత్రం అందజేసిన ఎస్కే బడేసాబ్



సంస్థాన్ నారాయణపురం,జూన్17,(నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్ర తుర్క కాశ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నాంపల్లి లో ఎమ్మెల్సీ ఆమెర్ అలీ ఖాన్,కి తెలంగాణ తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం లో తుర్క కాశ కార్మికుల సమస్యలను నెరవేర్చాలని మైనారిటీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకులకు సంబంధం లేకుండా సబ్సిడీ లోన్స్ఇప్పించాలని,రాయికొట్టేకార్మికులు ఆధునీకరణ పరికరాలు(మిషన్లు),అ%శీ%దేవిధంగా కృషి చేయాలని ప్రజా పాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాశ, గూడ లను ప్రభుత్వమే దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలి ప్రతి గ్రామానికి ఖబ్రస్తాన్ కు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలనివినతి పత్రంలో కోరడం జరిగింది.అనంతరం ఎమ్మెల్సీ ఆమీర్ అలీ ఖాన్ సానుకూలంగా స్పందించి తుర్క కాశ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,దృష్టికి తీసుకువెళ్లి తగిన పరిష్కారం చూపుతానని భరోసా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తుర్కకాశ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ రహీం,తదితరులు,పాల్గొన్నారు.

# రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల బరిలో న్యాయవాది నర్రి స్వామి

సంస్థాన్ నారాయణపురం,జూన్17,(నిజం చెపుతాం): తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు,లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అఖిల భారతీయ సంయుక్త న్యాయవాద సంఘటన ప్రధాన కార్యదర్శి,హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ,మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ కోర్టుకు వచ్చిన సందర్భంగా సంస్థాన్ నారాయణపురం లో మాట్లాడుతూ రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్గా పోటీ చేస్తూ న్యాయవాదుల సమస్యల కోసం నిరంతరం కృషి చేయడానికి న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పడే వరకు పోరాటాలు నిర్వహించడానికి న్యాయవాదుల వాయిస్ ని జాతీయ స్థాయిలో వినిపించడానికి జూనియర్ న్యాయవాదులకు 5 వేల గౌరవ వేతనం ఇప్పించడానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులంతా యువకుడు విద్యావంతుడు రాజకీయ చైతన్యం ఉన్న న్యాయవాది,నిరంతరం న్యాయవాదుల కోసం పోరాటాలు చేయుచున్న నర్రి స్వామి,కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని మనవి చేస్తున్నామని తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ న్యాయవాద సంఘాలు,సామాజిక సంఘాలు,నర్రి స్వామికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలియజేశాయి.

# జిల్లాస్థాయి క్రీడల పోటీలు ఎంపిక కార్యక్రమం



హుజూర్ నగర్ జూన్ 17 నిజం చెపుతాం న్యూస్ రాష్ట్రంలోని హకీంపేట్, కరీంన గర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ పాఠ శాలలో 2025-26 ఏడాదికి గానూ నాలుగో తరగతి ప్రవేశా నికి విద్యార్థినీ విద్యార్థులకు ఎన్ ఎస్ పిక్యాంపు ఉన్నత పాఠశాల, హుజుర్నగర్ లో19/6/2025 ఉదయం 10 గంటలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తు న్నట్లు ఎంఈఓ సైదానాయక్ తెలిపారు. మండల స్థాయిలో ఎంపి కైన విద్యార్థులకు ఈనెల 23 నుంచి 26 వరకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించను న్నారు. ఈ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు జులై 1 నుంచి 5 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ లోని పాఠశాలలో బాలురు, బాలికలకు చెరో 20 సీట్లు ఉంటాయని తెలి పారు. విద్యార్థులకు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ జంప్, బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగు, 6 %శ% 10 మీటర్ల షటిల్ రన్, మెడి కల్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఎత్తు, బరువు ఫిజికల్ పరీక్షలు నిర్వహిం చనున్నారు. అయితే విద్యార్థులు 01-09-2016 నుంచి 30-8-2017 మధ్య జన్మిం చడంతో పాటు 8 నుంచి 9 ఏండ్ల వయస్సు ఉండాలన్నారు. విద్యార్థులు ఆన్ లైన్లో టి జి ఎస్ ఎస్ తెలంగాణ జి ఓ వి ఇన్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.ఈ అవకాశాన్ని పాఠశాలల యాజమాన్యాలు, తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సీఎం , ఎమ్మెల్యే లకి ధన్యవాదములు తెలిపిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు.



తుర్కపల్లి, జూన్ 16(నిజం చెపుతాం) : యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం దత్తయిపల్లి గ్రామం లో ఇందిరమ్మ పేదింటి కల నెరవేరింది.ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడం కోసం గ్రామం లో లబ్ధిదారుల ఇంటికి ముగ్గు పోసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి మరియు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ అనురాధ,గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పుల మల్లేష్, పార్టీ ఓబీసీ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పుల అయిలయ్య,మాజి ఉపసర్పంచ్ లు ఎరుకల వెంకటేష్ గౌడ్, ధ్యానబోయిన మల్లేష్, కాంగ్రెస్ నాయకులు ధ్యానబోయిన బొందయ్య,దేవరుప్పుల బాలయ్య, ధ్యానబోయిన కర్ణాకర్, ప్రవీణ్ కాంగ్రెస్ కార్యకర్తలు, కారోబార్ ఎరుకల స్వామి గౌడ్ మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలములో అర్హులైనటువంటి నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు**




తుర్కపల్లి, జూన్ 16(నిజం చెపుతాం) :సిపిఐ తుర్కపల్లి మండల మహాసభ మంగళవారం నాడు మండల కేంద్రంలో ని జె ఏం ఫంక్షన్ హాల్లో నాగపురి నరసింహ వసంతల అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా గోదా శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ........100 వసంతాల లోకి అడుగుపెడుతున్న కమ్యూనిస్టు పార్టీ నాటి నుండి నేటి వరకు ప్రజలలో ఉంటూ ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు.మండలంలోని అర్హులైనటువంటి నిరుపేదలందరికీ ప్రభుత్వం నుంచి రావలసినటువంటి పథకాలన్నీ కూడా అమలు చేయడానికి సిపిఐ పార్టీ కృషి చేయాలని ఆయన అన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండలంలో పేదల పక్షాన ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లు గ్రామాల దామోదర్ రెడ్డి,బోలగాని సత్యనారాయణ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ,మహిళా సామాజిక జిల్లా ప్రధాన కార్యదర్శి బండి సంజమ్మ, సిపిఐ మండల కార్యదర్శి సిల్వర్ దుర్గయ్య,నాయకులు గుంటుపల్లి సత్తయ్య,వల్ల భగవంతు,పాఖీరా నాయక్,జిన్న రజిత,పురుమాని వసంత,కొండ అంజమ్మ,తదితరులు పాల్గొన్నారు.


# ఆర్థిక సహాయం అందజేసిన ఏజేఆర్



వలిగొండ జూన్ 17 (నిజం చెపుతాం)మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన కాడిగళ్ల రాములమ్మ చాలా రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. సమాచారం తెలిసిన వెంటనే వారి యొక్క కుటుంబ సభ్యులకి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో మంగళవారం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వేములకొండ గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల వెంకన్న, కేసి రెడ్డి, జనార్దన్ రెడ్డి, బోడ బాలయ్య, మట్టిపల్లి రమేష్, కాడిగళ్ల నరసింహ, కాడిగళ్ల దేవేందర్, కాడిగళ్ల రాములు, ఏజేఆర్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలలో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ

**- రాయితీకి ఆదేశాలిచ్చిన డిఈఓ కు కృతజ్ఞతలు**
**- టియూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు దోనూరు రాంరెడ్డి**




చౌటుప్పల్,జూన్17 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ మండలాలలో ఉన్న ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్న స్థానిక వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు లో రాయితీ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె. సత్యనారాయణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా యూనియన్ పక్షాన డీఈఓను కోరిన వెంటనే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు ఉత్తర్వులను అమలు చేయడం కోసం మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం పట్ల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు,ఆంధ్రప్రభ చౌటుప్పల్ డివిజన్ స్టాఫ్ రిపోర్టర్ దోనూరు రాంరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదేశాలు జారీ చేసిన జిల్లా విద్యాధికారి సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలలో పాఠ్యపుస్తకాల అమ్మకాలను, ఇష్టానుసారంగా చేస్తున్న ఫీజుల వసూలును అరికట్టాలని,ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా అమలు చేయాలని, పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన పాఠశాలలపై కఠినచర్యలు తీసుకోవాలని దోనూరు రాంరెడ్డి కోరారు.

# ఘనంగావందరోజుల కార్యక్రమం నిర్వహించిన అధికారులు



హుజూర్ నగర్ జూన్ 17 నిజం చెపుతాం న్యూస్ 14వ వార్డులో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట హోమ్ కంపోస్ట్ పై అవగాహన కార్యక్రమం కమిషనర్ శాలరీ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది హుజూర్నగర్ పట్టణం 14వ వార్డులో కమిషనర్ శానిటరీ ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న వందరోజుల కార్యచరణలో భాగంగా కమిషనర్ 14వ వార్డు ప్రజలకు కంపోస్టుపై అవగాహన చెప్పడం జరిగింది తదనంతరం డ్రైన్లు తీయించి చెత్తను తొలగించి బ్లీచింగ్ చల్లించి పనులు చేశారు, 14వ వార్డు అధ్యక్షులు కోలపూడి యోహాన్ మాట్లాడుతూ శానిటేషన్ ఎస్సై అశోక్ఏ విషయంలోనైనా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తున్నారని మరియు వార్డులో ఉన్న మౌలిక సమస్యలను నీటి సమస్యను, లైట్ల సమస్యను, రోడ్లు , డ్రైన్లు, కుక్కల బెడద పందుల బెడద, ఓపెన్ ప్లాట్లల్లో వర్షం వస్తే నీరు నిల్వ ఉంటాయని ప్రతి సమస్యను కమిషనర్ కి విన్నపించడం జరిగింది కమిషనర్ స్పందించి సాధ్యమైనంతవరకు సమస్యలన్నీ సానుకూలంగా పరిష్కరిస్తామని మాటిచ్చారుబి బిఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కొల్లపూడి యోహాన్ బండి నాగేశ్వరరావు కొల్లపూడి చంటి దగ్గుబాటి బాబురావు గొర్రె నరసింహ గొర్రె నాగరాజు పులి సైదులు పులి నాగమణి సురభి వాని కాంతయ్య బండి సుధా వాట్ ఆఫీసర ఇందిరాల సీతారాములువార్డు ఆఫీసర్ ఆర్పీలు వార్డు పెద్దలు మహిళలు యువకులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారుబిఈ కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు

# ఓపెన్ టెన్త్ఓపెన్ ఇంటర్ కు దరఖాస్తు చేసుకోండి

హుజూర్ నగర్ జూన్ 17 నిజం చెపుతాం న్యూస్ఒకే సంవత్సరంలో టెన్త్ మరియు ఇంటర్ పూర్తి చేసుకునే అవకాశం ఇప్పుడు మన హుజూర్నగర్ చైతన్య హై స్కూల్లో చైతన్య ఓపెన్ స్కూల్ టి ఓ ఎస్ ప్రారంభించామని చైతన్య హై స్కూల్ చైర్మన్ ఎల్లారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ కరపత్రం ఆవిష్కరించడం జరిగినది 10వ తరగతి పాస్ కాని వారు మధ్యలో చదువులు మానేసిన వారు ఓపెన్ టెన్త్, ఇంటర్ కు దరఖాస్తు చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఎస్ బిక్షం, డైరెక్టర్ వి గోవిందు మరియు హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లకై సంప్రదించుటకు 990 808 196,



9000010059 ఈ నంబర్ కు సంప్రదించగలరు

# రైతు వేదికలను వీడియో కాన్ఫరెన్స్ కు అనుసంధానం చేసిన ముఖ్యమంత్రి

పాలక వీడు జూన్ 17 నిజం చెపుతాం న్యూస్తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాలి నిర్మించిన రైతు వేదికలను నందు బొత్తలపాలెం, జాన్ పహాడ్, గుడిగుంట్ల పాలెం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 1031 రైతు వేదికల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ముఖ్యమంత్రి గారు ప్రారంభించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా రైతులు శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమం, ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం ద్వారా సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుంది. ముఖ్యమంత్రి గారు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లని ఉద్దేశిస్తూ ప్రతి రైతు రైతు నేస్తం కార్యక్రమానికి హాజరయ్యి శాస్త్రవేత్తల ద్వారా సలహాలు, సూచనలు పొంది లాభదాయకమైన వ్యవసాయాన్ని సాగు చేయవలసిందిగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి మూడు రైతు వేదికల ద్వారా మండల ప్రత్యేక అధికారి శంకర్, తాసిల్దార్



కమలాకర్ గారు, ఎంపీడీవో లక్ష్మిగారు, మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి , కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సుబ్బారావు గారు, నరసింహ రావు గారు, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీకాంత్ వెంకటేష్ మరియు గోపి మరియు రైతులు పాల్గొన్నారు.

# భూ -భారతి రెవెన్యూ దరఖాస్తులు స్వీకరిస్తున్నతహసీల్దార్ సురిగి సైదులు

నేరేడుచర్ల, జూన్ 17 (నిజం చెపుతాం న్యూస్):తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ భారతి రెవిన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని నేరేడుచర్ల తహసీల్దార్ సురిగి సైదులు అన్నారు.మంగళవారం నేరేడుచర్ల పట్టణంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పలువురి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన సందర్భంగా మాట్లాడారు. భూమికి సంబంధించిన ఏ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మౌనిక, ఆర్. ఐ. నరసయ్య,భూభారతి కంప్యూటర్ ఆపరేటర్ గణేష్. , రెవిన్యూ సిబ్బంది.నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి మున్సిపల్ చైర్మన్



బచ్చలకూరి ప్రకాశ్, కౌన్సిలర్ నాగయ్య, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# అమ్మ మాట -బడిబాట కార్యక్రమం

**- పులగంబండ తండ అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం.**

నేరేడుచర్ల, జూన్ 17 /నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్లమండలంలోని పులగంబండ తండా అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం సామూమిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ బట్టు మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కరారు.కర్యక్రమంలోప్రభుత్వపాఠశలప్రధానోపాధ్యాయులు శ్రీధర్, వీరప్రసాద్, పంచాయితీ కార్యదర్శి అరుణశ్రీ, పులగం బండ తండ అంగన్వాడి టీచర్ సైదమ్మ,ఆశా వర్కర్లు జ్యోతి,



చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గర పరిశుభ్రత - మన అందరి బాధ్యత...

శేరిలింగంపల్లి, జూన్ 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - గోపినగర్ బస్తీ ప్రాంతంలో ప్రత్యేక పారిశుధ్య పనులను..ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. బహిరంగ ప్రదేశంలో చెత్త వేయటం చట్టరీత్య నేరం, మనమందరం కలిసి బస్తీని పరిశుభ్రంగా మారుద్దాం. మనం మారుదాం – మన నగరాన్ని మారుద్దాం అనే నినాదంతో శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పారిశుధ్యం అవగాహన సదస్సు (శానిటేషన్ స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బస్తీలలో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడానికి ప్రత్యేక వాహనాలు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. మురుగునీటి వ్యవస్థను శుభ్రం చేయడం, మరమ్మతులు చేయడం, అవసరమైతే కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. దోమల నివారణకు మందులు చల్లడం, నీటి నిల్వలను తొలగించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారిశుద్ధ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తద్వారా పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, ప్రజారోగ్యాన్ని






కాపాడటం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, నర్సింహ గౌడ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, రాజ్ కుమార్, శ్రీకాంత్, ఎస్.ఆర్.పీ బాలరాజ్, నర్సింహా, మల్లేష్ యాదవ్, పెంటయ్య, సాయి, షైబాజ్, పారిశుధ్య సిబ్బంది, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి లో గంజాయి కలకలం, నలుగురు నిందితుల అరెస్టు

కోదాడ, అనంతగిరి. జూన్ 17 ( నిజం చెపుతాం న్యూస్ ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం అనంతగిరి మండలం కేంద్రంలో అనంతగిరి పోలీసులు చేసిన ఆకస్మిక తనిఖీల్లో గంజాయిని కొనుగోలు చేసి, సేవిస్తూ మిగిలిన భాగాన్ని విక్రయిస్తున్న నలుగురు యువకులు అరెస్టయ్యారు. ఈ విషయాన్ని డీఎస్పీ శ్రీధర్ రెడ్డి సోమవారం కోదాడ రూరల్ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వివరాల ప్రకారం అనంతగిరి గ్రామ శివారులోనే చాకలి గట్టు వద్ద నలుగురు వ్యక్తులు గంజాయి తీసుకుంటున్నారని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని తనిఖీలు జరిపారు. దర్యాప్తులో ఖానాపురం గ్రామానికి చెందిన కనగాల సతీష్ వద్ద ఒక కిలో, అనంతగిరి కి చెందిన షేక్ సైదాబాబు, నడిగూడెం మండలానికి చెందిన బడేటి వెంకటేష్, చెవుల శ్రీకాంత్ వద్ద తల 300 గ్రాములు చొప్పున మొత్తం 1.9 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద మూడు సెల్ ఫోన్లు కూడా పట్టుపడ్డాయి. నిందితులు గత కొంతకాలంగా పరస్పర పరిచయంతో కలిసి గంజాయి కొనుగోలు చేసి, సేవిస్తూ మిగిలిన భాగాన్ని ఇతరులకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడయింది. ఈ వ్యవహారానికి మిర్యాలగూడకు చెందిన గంజాయి కేసులో ఇప్పటికే నిందితుడైన భాను ప్రకాష్ అనే వ్యక్తి ప్రధానంగా సంబంధం కలిగి ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఈనెల 8న భాను ప్రకాష్ మల్కానగరి నుంచి తిరిగి వస్తూ గంజాయిని అందజేసేందుకు కనగాల సతీష్ కు సమాచారం ఇచ్చాడు. 11వ తేదీన అనంతగిరి చాకలి గట్టు వద్ద నలుగురు అతనిని కలుసుకొని



రూ. 10,000/-లకు ఒక కేజీ, రూ. 3,000/-ల చొప్పున మిగిలిన 300 గ్రాములు చొప్పున గంజాయిని కొనుగోలు చేశారు. కొంత బాగానే అక్కడే రాళ్ల మధ్య దాచి, మిగిలిన గంజాయితో భాను ప్రకాష్ మోటార్ సైకిల్ పై అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అదే రోజు మధ్యాహ్నం దాచిపెట్టిన గంజాయిని తిరిగి తీసుకొనందుకు వచ్చిన నలుగురిని తగు సమాచారంతో పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు భాను ప్రకాష్ పరారీలో ఉన్నాడు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ. 47,500/-లుగా అధికారులు అంచనా వేశారు. ఈ ఆపరేషన్ కార్యక్రమంలో కోదాడ రూరల్ సిఐ జి. రజిత రెడ్డి నేత్రత్వంలో అనంతగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ నవీన్ కుమార్, కానిస్టేబుల్స్ నిరంజన్, సతీష్, శ్రీను, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్నేని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మ దిన వేడుకలు

**- అంబరాన్ని అంటిన ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు-**
**- అభివృద్దే ఆశయంగా నియోజక వర్గమే కుటుంబంగా చూసుకుంటున్న ఎమ్మెల్యే పద్మావతి.. ఎర్నేని బాబు-**
**- భవిష్యత్తు లో ఎమ్మెల్యే పద్మావతి ఉన్నత పదవులు చేపట్టాలి. మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు-**

కోదాడ, జూన్ 17(నిజం చెపుతాం)కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ తోనే సాధ్యం అని కోదాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణం లోని శకుంతల థియేటర్ సెంటర్ లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు అభివృద్దే ఆశయంగా,నియోజక వర్గ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న నాయకురాలు ఉత్తం పద్మావతి అన్నారు. వేల కోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కు అండగా ఉంటామన్నారు. ప్రజల సంక్షేమం కోసం అన్నింటినీ త్యాగం చేసి నిరంతరం ప్రజల కోసం తపిస్తున్న నాయకులు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు అన్నారు ఎమ్మెల్యే పద్మావతి భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు





జరుపుకోవాలని రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ కౌన్సిలర్లు పెండం వెంకటేశ్వర్లు, కాజా, మైనుదీన్, రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, ఆవుల రామారావు, కారింగుల అంజన్ గౌడ్, గంధం పాండు, రాయపూడి వెంకటనారాయణ, ముస్తఫా, చందు నాగేశ్వరరావు, నెమ్మాది ప్రకాష్, దేవమణి, రహీం, శత్రుజ్ఞ, ఖాజా గౌడ్, కద్రీ సుబ్బారావు, సుధాకర్, సయ్యద్ బాబా, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెరిసి విద్యా కుసుమం

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ నియోజకవర్గం జూన్ 17 (నిజం చెపుతాం )ఇంటర్ లో రాష్ట్ర 2 వ ర్యాంకు సాధించిన రిషికా రెడ్డి..నారాయణ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం లోని పోట్ పల్లి గ్రామానికి చెందిన ఏనుగుంద వినూత శ్రీనివాస్ రెడ్డి ల కూతురు రిషికా రెడ్డి ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం లో ఎం. పి. సి నందు 470మార్కులకు గాను 468 మార్కులు సాధించిన రాష్ట్ర స్థాయి ధ్వితయ స్థానములో నిలిచింది. ఇందుకు గాను శ్రీ అభిదా కళాశాల అత్తపుర్ యాజమాన్యంనకు రిషికారెడ్డీ ని.ఆమె కుటుంబం సభ్యులు. బంధువులు అభినందనలు తెలిపారు.




# నూతన ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల్ ప్రెసిడెంట్

జన్నారం , జూన్ 17 , (నిజం చెపుతాం న్యూస్): మంచిర్యాల జిల్లా జన్నారం మండల నూతన ఎస్సైగా భాద్యతలు చేపట్టిన గొల్లపెల్లి అనూషను స్థానిక పోలీస్ స్టేషన్ లో కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల్ ప్రెసిడెంట్ పేరం శ్రీనివాస్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో శాంతి భద్రతలు , మహిళా భద్రత , సామాజిక న్యాయం పరిరక్షణకు ఎస్సై మరిన్ని సేవలు అందించి మంచి పేరు పొందాలన్నారు. పోలీసుశాఖ ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలుస్తూ న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని , ఆ దిశగా ఎస్సై అనూష చక్కటి బాధ్యతతో ముందంజలో ఉండాలని కోరారు.



## ఇండియా కూటమి చెక్కుచెదరదు, వెళ్లేవాళ్లు వెళ్లొచ్చు: అఖిలేశ్ యాదవ్

ప్రతిపక్ష ఇండియా కూటమిలో ఐక్యత లేదని, కూటమి పని అయిపోయిందంటూ వస్తున్న ఊహాగానాలపై ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఘాటుగా స్పందించారు. ఇండియా కూటమి చాలా బలంగా ఉందని, చెక్కుచెదరకుండా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కూటమి నుంచి ఎవరైనా బయటకు వెళ్లాలనుకుంటే స్వేచ్ఛగా వెళ్లిపోవచ్చని, వారిని ఎవరూ ఆపబోరని అన్నారు. అయితే, కూటమిలో కొనసాగుతూ దాన్ని బలహీనపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారుఈ మధ్యాహ్నం లక్నోలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అఖిలేశ్ యాదవ్

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నీట్ లో ర్యాంక్ సాధించిన మజ్జి లిఖిత పావని ని సన్మానించిన భాజపా నాయకులు...



గండిపేట్, జూన్ 17 (నిజం చెపుతాం): మజ్జి లిఖిత పావని కి నీట్ లో ర్యాంకు సాధించడంతో స్థానిక భాజపా నాయకులు గోపాల సంజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు. లంగర్ హౌస్ ప్రాంతానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మజ్జి పూర్ణచంద్రరావు కూతురు మజ్జి లికిత పావని కి 720 మార్కులకు గాను 550 మార్కులు సాధించడం తో స్థానిక నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా గోపాల సంజయ్ కుమార్ మాట్లాడుతూ కష్టపడిన వారికి ఫలితం తప్పకుండా లభిస్తుందని, వారు ఉన్నతమైన శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. చదువు తోనే గౌరవం, హెూదా లభిస్తుందని వారు తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవి, శ్రీ మాత మహంకాళి దేవి బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా దోర్తుల శ్రీనివాస్...



గండిపేట్, జూన్ 17 (నిజం చెపుతాం): కార్వాన్ సబ్జిమండి శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవి, శ్రీ శ్రీ శ్రీ మాత మహంకాళి దేవి103వ ఉమ్మడి బోనాల ఉత్సవ కమిటీ నూతన అధ్యక్షులుగా దొర్తుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు కట్ట రాజయ్య, గూడబోయిన శివ రత్నం, కట్ట శివరాజ్, జలగరి వేణు,బుర్ర వేణు కుమార్ గౌడ్, కట్ట నర్సింగరావ్, అవుశెట్టి శ్యాంసుందర్, గుడుమని అశోక్ కుమార్, గాండ్ల నిరంజన్ బాబు, ప్యాట నందకిషోర్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపితోనే సామాజిక న్యాయం - నరేంద్ర మోడీ పేదల పక్షపాతి

## అన్ని రంగాల్లో ఘనమైన అభివృద్ధి, ప్రపంచ నలుమూలల వ్యాపిస్తున్న భారత కీర్తి

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ జూన్ 17 (నిజం చెపుతాం ) బిజెపి గిరిజన మోర్చా నియోజకవర్గ సమావేశం నియోజకవర్గ గిరిజన మోర్చా ఇన్చార్జి మోహన్ సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్, బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగాజిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్,రవి నాయక్, విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల అవినీతిరహిత సుపరిపాలన భారతదేశానికి స్వర్ణ యుగం అని, ఈ దేశ సర్వతోముఖాభివృద్ధికి చేపట్టాల్సిన అనేక రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయని అన్నారు. నరేంద్ర మోడీ పేదల పక్షపాతి అని దీనికిగాను అంత్యోదయ స్ఫూర్తితో పేదలకు ఉజ్వల పథకం కింద ఉచిత సిలిండర్లు అందించామని, స్వచ్ఛ భారత్ మిషన్ కింద టాయిలెట్ల నిర్మాణం చేశామని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం కోసం అనేక కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని, పేదలకు ప్రతినెల ఉచిత బియ్యం ఇస్తున్నామని, రైతుల సంక్షేమం కోసం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, పంటలకు మద్దతు ధరల పెంపు వంటి అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. సామాజిక



న్యాయం భారతీయ జనతా పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమని, బిజెపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు భారతదేశ కీర్తిని ప్రపంచ నలుమూలల చాటుతుందని, కార్యకర్తలు అందరూ గ్రామాలలో నరేంద్ర మోడీ చేపట్టిన కార్యక్రమాలు గడపగడపకు చేర్చాలని, బూత్ స్థాయిలో పార్టీ పటిష్టమైతేనే, తెలంగాణలో పార్టీ భవిష్యత్తు శోభాయమానమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా నాయకులు లష్కర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, రాజు నాయక్, శివ నాయక్, రాజు నాయక్, మోహన్ నాయక్, లింగం నాయక్, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు హరి భూషణ్, అప్పోజు విజయ్ బాస్కర్, ఇస్నాతి శ్రీనివాస్, సుధాకర్ అప్ప, చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, మహేందర్ రెడ్డి,ఏదిర రాజు, శ్యామ్ సుందర్ రెడ్డి, శివారెడ్డి, మిద్దె గణేష్, బాల్రెడ్డి, నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# అంగన్వాడి బడులలో అక్షరాభ్యాసం

మాడ్గుల జూన్ 17(నిజం చెపుతాం):అంగన్వాడి కేంద్రాలలో మూడు సంవత్సరాల చిన్నారులను చేర్పించాలని వీరికి రెండు సంవత్సరాల పాటు ఆట పాటలతో కూడిన విద్యతో పాటు పోషక ఆహారం అందిస్తామని గ్రామాలలోని కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయమ్మ అంగన్వాడి టీచర్లు చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రమైన మాడ్గుల గ్రామంలోని అంగన్వాడి బడులకు సామూహిక అక్షరాభ్యాసాన్ని,ఎగ్ బిర్యానీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా అందుగుల,పకీర తండా,హున్య తండాలలోని మినీ అంగన్వాడి కేంద్రాలలో ఎగ్ బిర్యానీ,అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో అందుగుల తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మి రాజు,అంగన్వాడి టీచర్లు తిరుమల,విజయలక్ష్మి, అందుగుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గడ్డం యాదయ్య,యాదమ్మ,



హైమావతి,రాణి, పద్మ, జంగమ్మ,చంద్రకళ,ఆయా వెంకటమ్మ లతోపాటు గర్భిణీ స్త్రీలు,చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.హా

# చర్ల పంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

చర్ల, జూన్ 17 (నిజం చెపుతాం)పంచాయతీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్ చేశారు.ఇందులో బాగంగా పార్టీ నాయకులతో కలిసి పంచాయతీ సెక్రటరీ సురేష్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేది వర్షాకాలమని దీన్ని దృష్టిలో వుంచుకొని ముందుగానే సైడ్ డ్రెయిన్ లను శుభ్రం చేయాలని కోరారు ....మండల కేంద్రంలో రోడ్డు కి ఇరువైపులా పిచ్చి మొక్కలు మొలిచి అధ్వాన్నంగా ఉందని వాటిని తొలగించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు శానిటేషన్ పనులు చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, డివిజన్ యువజన నాయకులు కాకి అనిల్, బీసీ సెల్ అధ్యక్షులు గోరంట్ల వేంకటేశ్వర రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంబత్తిని రాము,మహిళా ఉపాధ్యక్షురాలు కొప్పుల సౌజన్య,టౌన్



కార్యదర్శి గాధంసెట్టి కిషోర్,యువజన నాయకులు తడికల బుల్లెబాయ్, ఎన్నాముూరి సృజన్ ,గంపల రమేష్ మైప వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...

# ఇంకా కనిపించని కొత్తపేట శివ ఆచూకీ..?

**- కేశంపేట పోలీస్ స్టేషన్ లో తల్లి మామిడి అనసూయ ఫిర్యాదు**
**- కేసు నమోదు చేసుకుని దర్యప్తు చేస్తున్న కేశంపేట్ పోలీసులు**

కేశంపేట జూన్ 17(నిజం చెపుతాం)కేశపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మామిడి శివ కుమార్ గౌడ్ అలియాస్ సిటీ కేబుల్ శివ ఆచూకీ కనిపించకపోవడంతో ఆయన తల్లి మామిడి అనసూయ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. తన కుమారుడు శివ ఈనెల 12వ తేదీ సాయంత్రం ఇంటి నుండి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయాడని అప్పటినుండి అతని ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. శివ ఇంటి నుండి వెళ్లేటప్పుడు బ్లాక్ పాయింట్ తెల్ల షర్టు వేసుకున్నట్లు ఆనవాళ్లు తెలిపారు. వయసు 32 ఎత్తు 5.6 అడుగులు ఉంటాడని



పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు తదితర సమస్యలతో ఇంటి నుండి వెళ్లిపోయినట్లు ఫిర్యాదులో తల్లి పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# యువతను తప్పుదోవ పట్టిస్తూన్న కోడిపందాలు,పేకాట నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...

**- ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్....**

భద్రాచలం జూన్ 17 (నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:భద్రాచలం పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి కోడి పందాలు,పేకాట నిర్వహిస్తున్నారు. ఈ విధమైన అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించడం వల్ల యువత ఈ వ్యసనాలకు బానిసలై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. పేకాట,కోడిపందాల నిర్వహణ ఆంధ్ర ప్రాంతం భద్రాచలం సరిహద్దుల్లో జరుగుతున్నప్పటికీ నిర్వహణ నిర్వాహకులందరూ భద్రాచలం ప్రాంతానికి చెందినవారు. నిర్వాహకులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక భద్రాచలం పోలీస్ స్టేషన్లో ఎస్సై జి.స్వప్న ,కి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఎన్.ఎస్.యు.ఐ తరపున ఫిర్యాదు చేయడం



జరిగింది. ఈకార్యక్రమంలోఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, రాహుల్ గాంధీ సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతు భరోసానిధులు విడుదల పై మంత్రులకు కృతజ్ఞతలు చింతిరాల అరుణ్ రాజ్

భద్రాచలం జూన్ 17 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రైతు భరోసానిధులు విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపిన భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్.ప్రారంభమైన రైతు భరోసా నిధులవిడుదల.వానాకాలం సీజన్ కు రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా తొలిరోజు 2 ఎకరాలు ఉన్న రైతులకు రూ.6 వేల చొప్పున జమ 41.25 లక్షల మంది రైతులకు 2,349.83కోట్లు జమ చేసిన ప్రభుత్వం.ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారికి వచ్చే 9 రోజుల్లో నిధులు జమ రాష్ట్ర చరిత్రలో చారిత్రక నిర్ణయం.వచ్చే 9



రోజుల్లోనే అన్నదాతల ఖాతాల్లోకి రైతు భరోసా మొత్తం నిధులు జమ చేస్తాం ఏ ఒక్క ఎకరానికైనా లిమిట్ లేకుండా, సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు ఏడాదికి ₹12,000 చొప్పున రైతు భరోసా అందుతుంది.సన్నధాన్యం రైతులకు క్వింటాల్‌కు ₹500 బోనస్‌గా ₹1,199 కోట్లు చెల్లింపు.పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన వారు రైతుల పక్షాన నిలవలేకపోయిన బీఆర్ఎస్ నాయకులు బురదజల్లే పని మానుకొని, రైతులకోసం పోరాడుతున్న ప్రజా ప్రభుత్వాన్ని గౌరవించండి.రైతు కోసం నిలిచే ప్రభుత్వం.రైతును ప్రేమించే ప్రభుత్వం కాంగ్రెస్.రైతు అంటే కాంగ్రెస్ – కాంగ్రెస్ అంటే రైతు అని భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్ అన్నారు.

# కరకట్ట నిర్మాణం పనులను పరిశీలించిన సిపిఎం బృందం

భద్రాచలం జూన్ 17(నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణం గోదావరి ముంపుకు గురి కాకుండా 38 కోట్లతో సుభాష్ నగర్ కాలనీ వైపు నిర్మిస్తున్న కరకట్టను త్వరితగతిన పూర్తి చేయాలని, గోదావరి ముంపు నుండి భద్రాచలం పట్టణాన్ని రక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ లు అన్నారు. నిర్మాణంలో ఉన్న కరకట్ట పనులను సిపిఎం బృందం నేడు పరిశీలించింది.అనంతరం ఇరిగేషన్ అధికారులను కలిసి కరకట్ట పనులకు సంబంధించిన అంశాలను చర్చించడం జరిగింది.టిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన కరకట్టను అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను మంజూరు చేసి పనులు ప్రారంభించినప్పటికీ నేటికీ కరకట్ట పనులు పూర్తి కాలేదని నత్తనడకన పనులు సాగుతున్నాయని వారు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు జిల్లాలోని ముగ్గురు మంత్రులు కరకట్టను త్వరితగతిన పూర్తి చేస్తామని భద్రాచలం ముంపు నుండి రక్షిస్తామని హామీలు గుప్పించి ఆ మాటే మరిచారని అన్నారు. ప్రారంభంలో హడావుడి చేసిన మంత్రులకు కరకట్ట నిర్మాణం పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. వర్షాకాలం వచ్చే లోపు కరకట్ట పూర్తి చేస్తామని ప్రగల్భాలు పలికిన మంత్రులు కరకట్ట ఇంకా ఎందుకు పూర్తి కాలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. భద్రాచలం ఎంపీ,ఎమ్మెల్యేలకు ఈ సమస్య పట్టదని విమర్శించారు. పోలవరం బ్యాక్ వాటర్ వల్ల భద్రాచలానికి జరిగే నష్టానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. నిత్యం రామజపం చేసే బిజెపి వారికి భద్రాచలం రాముడు మునుగుతున్న పట్టదా అని ప్రశ్నించారు.పోలవరం బ్యాక్ వాటర్ ముంపు పై రీ సర్వే చేయించాలని డిమాండ్ చేశారు.. గతంలో నిర్మించిన పాత కరకట్టను ఎత్తు పెంచి, పొడిగించి పటిష్టంగా నిర్మించేందుకు కావలసిన నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలని అన్నారు. గోదావరి ఫ్లడ్ మాన్యువల్ ను మార్పు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కరకట్టను పూర్తి చేసి పాత కరకట్టకు నిధులు మంజూరు చేయాలని లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో దశల వారి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇరిగేషన్ అధికారులతో సిపిఎం బృందం భేటీ కరకట్ట పనులు పరిశీలన అనంతరం ఇరిగేషన్ ఈ ఈ,డి ఈ జేఏలతో సిపిఎం బృందం భేటీ అయింది. కరకట్ట పనులు ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ఈ మహమ్మద్





జానీ మాట్లాడుతూ కరకట్ట నిర్మాణంలో అంతర్భాగమైన హై లెవెల్ రోడ్డు నిర్మాణానికి సర్వే చేసి ఎస్టిమేషన్స్ నేషనల్ హైవే అధికారులకు పంపడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తిచేసి సుభాష్ నగర్ కాలనీ లోకి వరద రాకుండా తగు చర్యలు చేపడతామని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ ముంపు పై ఆంధ్ర,తెలంగాణ అధికారులతో జాయింట్ సర్వేకు అప్పీలు చేశామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా హైదరాబాద్ ఐఐటి ఇంజనీరింగ్ నిపుణులతో సర్వే చేసేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ సర్వే బృందంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్ అజయ్ కుమార్ ధనకొండ రాఘవయ్య కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళకు 10వేల ఆర్థిక సహాయం అందజేసిన వసుధ ఫౌండేషన్

చర్ల , జూన్ 17(నిజం చెపుతాం)ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన మహిళ కాకర్లపూడి విజయలక్ష్మికి వసుధ ఫౌండేషన్ వారు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్న మహిళా వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు ను ఆశ్రయించింది.మానవత్వంతో స్పందించిన చైర్మన్ సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజుకు సూచించారు.దీంతో స్పందించిన వారు మంగళవారం చర్లలో జరిగిన ఓ కార్యక్రమంలో భద్రాచలంశ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం విశ్రాంత కార్య నిర్వహణ అధికారి వేగేశ్న రామకృష్ణంరాజు చేతుల మీదుగా సదరు మహిళకు పదివేల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో వసుధ



ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు....

# పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సన్మాన సభకు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపు

**- ప్రధాన కార్యదర్శి మడపాటి రవి**

పటాన్ చెరు జూన్ 17(నిజం చెపుతాం)పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకు నాగోల్‌లోని శుభమ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనున్న సన్మాన సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని తెలంగాణ మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపాటి రవి కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎం.ఎస్.ఎఫ్ పటాన్ చెరు ఇంచార్జి పొటోళ్ల వెంకటేష్ మాదిగ కూడా మద్దతు తెలిపారు. మంద కృష్ణ మాదిగ సమాజానికి చేసిన విశేష సేవలను రవి కుమార్ కొనియాడారు. ఆయన గుండె జబ్బులతో బాధపడుతున్న పిల్లల కోసం ఆరోగ్యశ్రీని సాధించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అలాగే, దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 500 నుంచి రూ. 4000కి, వృద్ధులు, వితంతువుల పెన్షన్‌ను రూ. 75 నుంచి రూ. 2016కి పెంచడంలో ఆయన కృషి చేశారని పేర్కొన్నారు.అదనంగా, ప్రతి ఒక్కరికీ 6 కేజీల బియ్యం పంపిణీ, ప్రమోషన్లలో రిజర్వేషన్లు, మరియు ఎస్.సి, ఏ.బి.సి.డి వర్గీకరణ బిల్లు సాధించడంలో మంద కృష్ణ మాదిగ పాత్ర గణనీయమైనదని వెల్లడించారు. సమాజానికి ఆయన చేసిన కృషికి గాను కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారని గుర్తు చేశారు.ఈ పిలుపు కార్యక్రమంలో ఇస్నాపూర్ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు కంచి మహేష్ కుమార్, కార్యదర్శి సత్య నారాయణ రెడ్డి, ఎం.ఆర్.పి.ఎస్ సీనియర్ నాయకులు బండ రాజు మాదిగ, మండల అధ్యక్షులు తొంట హరీష్, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు దండోరా నగేష్, బండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ లో వందరోజుల ప్రణాళిక కార్యక్రమం

**- తడి చెత్తుపొడి చెత్త వేరు చేసే అవగాహన సదస్సు**
**- విద్యానగర్ రెండో వార్డు పరిధిలో నిర్వహించారు**
**- మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో**



నేరేడుచర్ల జూన్, 17(నిజం చెపుతాం న్యూస్):100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 16వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 17.06.2025 మంగళవారం నాడు 02వ వార్డులో తడి చెత్త - పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానం డెంగ్యూ %ఆ% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించటం జరిగినది. మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రెయింగ్ చేయించటం జరిగినది. 02వ వార్డు పరిధిలో నిరుపేద మహిళలను గుర్తించి సంఘాలు ఏర్పాటు చేయుటకు మరియు స్ట్రీట్ వెండార్స్ లకు సి. ఐ.జీ గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా, ఆర్. పి లు సర్వే నిర్వహించటం జరిగినది. రెండవ వార్డుకు సంబంధించిన వాటర్ ట్యాంకుల ద్వారా నీరు సప్లై చేయు వాటర్ ని క్లోరిన్ టెస్టులు చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది,, ప్రజా ప్రతినిధులు, రెండో వార్డ్ కాలనీ వాసులు పాల్గొన్నారు .

# మంత్రి వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసిన యలమంచి ఉదయ్ కిరణ్, టీం.

శేరిలింగంపల్లి, జూన్ 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, క్రీడలు మరియు యువజన శాఖల నూతన మంత్రి వాకిటి శ్రీహరి ని మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్, టీం సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి ని శాలువాతో ఘనంగా సత్కరించి, సౌహార్ధపూర్వకంగా అభినందనలు



తెలిపారు.ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, యువతకి రాజకీయ అవకాశాల కల్పన తదితర అంశాలపై చర్చ జరిగింది.యలమంచి ఉదయ్ కిరణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.."సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పని చేయాలి. యువతకు రాజకీయ, ఆర్థిక రంగాలలో అవకాశాలు కల్పించగలగాలి" అని పేర్కొన్నారు.

# కెటిఆర్ పై ఈ కార్ రేస్ కేసు విచారణ పేరు తో కుట్ర పూరితమైన చర్యలు మానుకోవాలి..

**- మారబోయిన రవి యాదవ్.**

శేరిలింగంపల్లి, జూన్ 17 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో బి.ఆర్.ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ యువజన విభాగం మాజీ అధ్యక్షుడు మారబోయిన రవియాదవ్ మాట్లాడుతూ.. మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసి ఈ కార్ రేస్



కేసు విచారణ పేరుతో పార్టీ నాయకుణ్ణి బద్నాం చేసే కార్యక్రమం ను పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు ఎన్ని చిల్లర ప్రచారాలు చేసిన ప్రజల మద్దతు కె.టి.ఆర్ కు బి ఆర్ ఎస్ పార్టీ కి చెక్కు చెదరకుండా ఉంటుందని అన్నారు. ప్రజల కి సమస్యలు సృష్టించిన కాంగ్రెస్ అవినీతి అక్రమాలు త్వరలోనే బయటపడతాయి ప్రభుత్వాన్ని పరిపాలించడం చాతకాక కెసిఆర్ పై కేటీఆర్ పై హరీష్ రావు పై తప్పుడు కేసులు పెట్టడం వల్ల పార్టీ ప్రతిష్ట ను దెబ్బ తీయాలని ప్రయత్నించిన కాంగ్రెస్ పార్టీ కి శృంగ భంగం తప్పదు అని మారబోయిన రవి యాదవ్ హెచ్చరించడం జరిగింది.

# ఉదృత అతిసార నియంత్రణ పక్షోత్సవాల కార్యక్రమం పై మండల టాస్క్ ఫోర్స్ మీటింగ్





గరిడేపల్లి జూన్ 17 (నిజం చెపుతాం) గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉదృత అతిసార నియంత్రణ కార్యక్రమం గురించి మండల అధికారుల టాస్క్ ఫోర్స్ మీటింగ్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. మంగళవారం రోజు జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ "మన ఆరోగ్యం మన చేతులలో" ఉంటుందన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ నీళ్ల విరోచనాలు కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ముఖ్యంగా పిల్లల విషయంలో వారికి ప్రత్యేకమైన వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. పిల్లలుఎప్పటికప్పుడు తరచుగా చేతులను సబ్బుతోకడుక్కోవాలి అన్నారు. బహిరంగ మలవిసర్జన చేయకూడ దన్నారు. పెంపుడు జంతువుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వాటిని తాకినప్పుడు పిల్లలకు చేతులు శుభ్రం చేయాలన్నారు. పుట్టిన శిశువులకు తల్లిపాలు 6 నెలల పాటు కచ్చితంగా ఇవ్వాలన్నారు. పాలిచ్చే తల్లులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమం గురించి అంగన్వాడి పాఠశాలల్లో అవగాహన కల్పించడం జరుగుతుంది పిల్లలకుచేతుల శుభ్రత గురించి వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓ ఆర్ ఎస్ పాకెట్లు జింకు టాబ్లెట్లు ఏఎన్ఎంల వద్ద ఆశా ల వద్ద అంగన్వాడి సెంటర్లలో అందుబాటులో ఉంటాయన్నారు. 45 రోజుల పాటు ప్రతి గ్రామంలో ఆశల ద్వారా అతిసార వ్యాధి గురించి సర్వే నిర్వహించడం జరుగుతుంది. ఎవరికైనా పిల్లలకు వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వారికి తక్షణమే ఓఆర్ఎస్ పాకెట్ లు మరియు జింక్ టాబ్లెట్లు అందజేయడం జరుగుతుం దన్నారు. మీటింగ్లో సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా, మెదడు వాపు, వ్యాధులగురించి కూడా చర్చించడం జరిగింది. ప్రస్తుతం వర్షాకాలం మొదలవుతుంది కావున దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, పాత సీసాలు, పనికిరాని పాత గాబులు, పాడైపోయిన పాత కూలర్లు, వీటన్నింటినీ ఇంటి పరిసరాలలో లేకుండా చూసుకోవాలన్నారు. టైఫాయిడ్ వ్యాధి రాకుండా కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, తహసిల్దార్ కవిత, ఎంఈఓ చత్రు నాయక్ పి హెచ్ ఎన్ శారద, సూపర్వైజర్ వెంకటరమణ, అంగన్వాడి సూపర్వైజర్స్ ఏఎన్ఎం కవిత, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వదేశానికి వస్తున్న మాజీ జడ్పీటిసి వాకిటి పద్మా అనంత రెడ్డికి స్వాగతం పలికిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్

వలిగొండ జూన్ 17 (నిజం చెపుతాం)విదేశీ పర్యటన ముగించుకుని మంగళవారం స్వదేశానికి తిరిగి వచ్చిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటిసి వాకిటి పద్మా అనంతరెడ్డికి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు స్వాగతం పలికి శు భాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని నిరుపేద కుటుంబాలకు ఆర్థిక చేయూతనిస్తూ అండగా నిలుస్తున్న అనంత రెడ్డి సేవలు అభినందనీయమని వారన్నారు. స్వాగతం పలికిన వారిలో గౌరవ అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షులు బాలగోని హనుమంతు గౌడ్, రెబ్బ కుమారస్వామి, బల్గురి వెంకటరెడ్డి, దేశపాక కృష్ణస్వామి, బొడిగె సుదర్శన్, మార్క భగవంత, సంగిశెట్టి విజయ్, నీలం నరేందర్, కూచిమల్ల నాగేష్, దంతూరి నరేష్, వీసం రాజు, తదితరులున్నారు.



# వలిగొండలో వికసిత్ భారత్ కార్యక్రమం

వలిగొండ జూన్ 17 (నిజం చెపుతాంభారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ 11 ఏళ్ల పరిపాలన పైన వికసిత్ భారత్ అమృతకాలం అనే కార్యక్రమం పైన కార్యశాల వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ మండల కన్వీనర్ లోడే లింగస్వామి అధ్యక్షతన స్థానిక సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలనలో గ్రామాలు, సుభిక్షంగా కేంద్ర ప్రభుత్వ నిధులతోటి అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నాయని, రైతులకు, మహిళలకు, అనేక రకాల కుల వృత్తులవారికి మోడీ సంక్షేమ ఫలాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలియజేశారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పడం తప్ప చేతలు ఏమాత్రం చేయడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపి అత్యధిక స్థానాల్లో విజయం సాధించాలని అందుకుగాను కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు రోజువారి కార్యక్రమ ప్రణాళికలు తయారు చేసుకొని ప్రజల్లోకి మోడీ సంక్షేమ కార్యక్రమాలను తీసుకెళ్లాలని కార్యకర్తలకు తెలియజేశారు.



అదేవిధంగా వివిధ గ్రామాల నుండి బిజెపి పార్టీలో కార్యకర్తలు జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి, వికసిత్ భారత్ జిల్లా కన్వీనర్ ఏలే చంద్రశేఖర్, జిల్లా నాయకులు కొప్పుల యాది రెడ్డి, రాచకొండ కృష్ణ, బంధారప రాములు, కందుల తానేష, మందుల లక్ష్మి, బొడిగె ఆనంద్, బచ్చు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చగిరి, రేగూరి అమరేందర్, వికసితు భారత్ మండల కో కన్వీనర్ మందడి రంజిత్ రెడ్డి, గంగధారి దయాకర్, మందుల నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం, వివిధ మోర్చాల అధ్యక్షులు చిన్నం అంజమ్మ, కొత్త రామచంద్రం, పిన్నింటి నరేందర్ రెడ్డి, మీసాల స్వామి, ఎర్రబోలు జంగయ్య, కీర్తి వెంకటేశం, రాధారం మల్లేష్, చెరుక దానయ్య, రేగు శ్రీధర్, పోలు నాగయ్య వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరెగూడెం పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి కే.సత్యనారాయణ





చౌటుప్పల్,జూన్17 (నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కే.సత్యనారాయణ చౌటుప్పల్ మండలం పరిధి ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా డీఈవో పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తూకఠోర శ్రమ,పట్టుదల, అంకితభావంతో కృషి చేసినట్లయితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ఉద్బోధించారు. మహానుభావులు అయిన వివేకానంద,అబ్దుల్ కలాం, మహాత్మా గాంధీ మొదలగు వారి జీవిత చరిత్రలు అధ్యయనం చేయడం వల్ల సన్మార్గంలో నడవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు.వ్యసనాలకు దూరంగా ఉండాలని,క్రమశిక్షణ,విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నల్లెంకి శంకరయ్య,బోధనా సిబ్బంది శ్వేత,విజయ్ ప్రతాప్,నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న వేముల మహేందర్ 4వ వర్ధంతి కార్యక్రమం

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయండి**
**-బొల్లు యాదగిరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు**




వలిగొండ జూన్ 17 (నిజం చెపుతాం)అమరజీవి వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు వలిగొండ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వేముల మహేందర్ 4వ వర్ధంతి సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో శివసాయి ఫంక్షన్ హాల్ లో ఈనెల 21న వ్యవసాయ కార్మికులు ఉపాధి-పాలకుల వైఖరి అనే అంశంపై జరుగు జిల్లా సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు వలిగొండ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వేముల మహేందర్ నాలుగో వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో వ్యవసాయ కార్మికులు ఉపాధి పాలకుల వైఖరి అనే అంశంపై జిల్లాస్థాయి సదస్సును నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఈ సదస్సుకు జిల్లా వ్యాప్తంగా 250 మంది వ్యవసాయ కార్మిక సంఘంలో పనిచేసే నాయకులు వ్యవసాయ కూలీలు పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సు జయప్రదం కోసం వ్యవసాయ కార్మికులు ఇతర పెద్దలు సహకరించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యూపీఏ-1 ప్రభుత్వంలో వామపక్షాల పోరాట ఫలితంగా ఏర్పడిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం వ్యవసాయ కార్మికులు ఉద్యమించి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి కల్కూరి రామచందర్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు సిర్పంగి శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కొండూరు సత్తయ్య, మండల నాయకులు పోలపల్లి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ జీ.వన్,జి.ఎం కార్యాలయంలో.. యోగా సాధన

రామగుండం జూన్ 17, (నిజం న్యూస్) సింగరేణి సిఎండి బలరాం ఆదేశాల మేరకు,జూన్ 21న,అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా..ఆర్ జీ.వన్ జీఎం లలిత్ కుమార్ ఆధ్వర్యంలో..జీ.ఎం కార్యాలయంలో యోగా సాధన క్యాంపు సెషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో.. అధికారులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



# పల్లికొండ శ్యామ్ అధ్వర్యంలో.. హార్కర జన్మదిన వేడుకలు





రామగుండం జూన్ 17, (నిజం న్యూస్) ఒకటవ డివిజన్, హౌసింగ్ బోర్డు, ఒడియా కాలనిలో.. పెద్దపల్లి ఫిషరేష్ చెర్మన్ పల్లికొండ శ్యామ్ ఆధ్వర్యంలో లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హార్కర వేణుగోపాల్ రావు జన్మదినం సందర్బంగా,చీరలు, స్వీట్ల పంపిణి చేయడం జరిగింది.విలెజ్ రామగుండ%శీ% ప్రభుత్వ పాఠశాలలో సుమారు 150 మంది విద్యార్థి, విద్యార్థినులకు నోట్ బుక్స్,పెన్నులు మరియు స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ పార్టీ నాయకులు నామాల కుమారస్వామి, అరుమళ్ళ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేయనున్న బీజేపీ

**- గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.**
**- బిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు,పార్టీ నాయకులు బీజేపీలో చేరిక.**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జీ జూన్ 17(నిజం న్యూస్) రాబోయే స్థానిక ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను పోటీకి సిద్ధం చేస్తున్నామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి అన్నారు. నల్లబెల్లి బిజెపి మండల అధ్యక్షులు తడక వినయ్ గౌడ్ గారి అధ్యక్షతన మండల ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో ఆసరవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు పోరిక బద్రు, మహమ్మద్ ఆలీ గారితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నునావత్ సిక్య నాయక్,పొన్నాల లింగారెడ్డి, ఈర్ల రాజు, పొన్నాల కిషన్, మునిసాల శివ,గుగులోతునరసింహ,గుగులోతు బాలు,మాలోతు మోతిలాల్, పరికి సాగర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రవేశపెడుతున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను,గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ %ు%బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి ఏ విధంగా మోసం చేశాయో ప్రజలకు తెలియజేస్తూ స్థానిక ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టి అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తామన్నారు.

# అనుమతులు లేకుండా నడుపుతున్న పాఠశాలలపై డి ఈ ఓ చర్యలు తీసుకోవాలి - పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్




బాల నగర్ మే17, (నిజం చెపుతాం)అఖిల భారతి విద్యార్థి పరిషత్ ఏబీవీపీ బాలనగర్ శాఖ ఆధ్వర్యంలో గీతాంజలి హైస్కూల్లో అక్రమంగా అమ్ముతున్నటువంటి పుస్తకాలు, మరియు నోటుబుక్కులు, డైరీలు, సిస్ చేపియడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ పాలమూరు జిల్లా వ్యాప్తంగా అనుమతి లేకుండా నడుపుతున్నటువంటి స్కూల్, మరియు మౌలిక సదుపాయాలు లేకున్నా, అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారని, కేవలం అడ్మిషన్ల కోసం ప్రైవేటు యాజమాన్యాలు తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నారు. అదేవిధంగా బుక్స్,బెల్టు, బ్యాచ్ అధిక ధరలకు అమ్ముతూ విద్యార్థులను తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందిగా గురిచేస్తున్నారు. జిల్లా కేంద్రంలో కొత్తగా వస్తున్నటువంటి స్కూల్స్ ఎలాంటి మౌలిక సదుపాయాలు అనుమతులు లేకుండా, నడుస్తున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అని మండిపడ్డారు. పేద మధ్యతరగతి విద్యార్థులను ప్రవేట్ యజమాన్యాలు తీవ్ర ఇబ్బందికి గురిచేస్తున్నాయి. వెంటనే స్థానిక డి ఈ ఓ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాలనగర్ నగర కార్యదర్శి సభావాత్ సాయికుమార్, బాల్ కోటి , రమేష్, రక్షిత్, బాబు, నంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక మార్పు అభివృద్ధికి మలుపు



జడ్చర్ల మే17, (నిజం చెపుతాం)జడ్చర్ల పురపాలక పరిధి 13 వ వార్డులో నేడు ఒక మార్పుబిఅభివృద్ధికి మలుపు అనే నినాదంతో వందరోజుల ప్రణాళికలో భాగంగా నేడు చైతన్య నగర్ లో కార్యక్రమం నిర్వహించడం జరిగినది.కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత,ప్లాస్టిక్ నివారణ గురించి చైర్ పర్సన్ కోనేటి పుష్పలత కాలనీవాసులకు వివరించారు.ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని కోరారు.స్థానిక కౌన్సిలర్ నందకిషోర్ గౌడ్, కోనేటి నరసింహులు,సాయిరాం, మున్సిపల్ ఆఫీసర్ అశోక్, మహిళా సంఘాల ఆర్పీలు, మహిళలు,కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఊర్కొండలో 236 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పంపిణీ

**- పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



జడ్చర్ల మే 17, (నిజం చెపుతాంఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ, గ్రామ అభివృద్ధికి నూతన దిక్సూచి ఊర్కొండ మండలానికి ₹15 కోట్ల సిసి రోడ్ల నిధులు ఎమ్మెల్యే ప్రకటనజడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి నేడు ఊర్కొండ మండలంలో పర్యటించి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 236 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లను అధికారుల సమక్షంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం %-% పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం” అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల హక్కులను కాపాడేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఇలాంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి నాణ్యతతో కూడిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు.మునుపటి బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామంటూ పేదలను మోసం చేసిందని విమర్శించారు. ఊర్కొండ మండలానికి ఇప్పటివరకు 15 కోట్ల రూపాయల విలువైన సిసి రోడ్ల పనులకు నిధులు కేటాయించామని గుర్తు చేశారు.త్వరలోనే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని కలిసి ఊర్కొండ మండలానికి ఇంటిగ్రేటెడ్ భవనం మంజూరు చేయించేలా కృషి చేస్తానని తెలిపారుఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పూడిక మట్టితో పుట్టెడు లాభాలు ...

**- చెరువు/ పూడిక మట్టి ఉపయోగాలు %-% సారవంతమైంది %-% చేనుకు సేవ %-% రైతుకు ఆదా**





మహబూబాబాద్, జూన్.17, టౌన్ రిపోర్టర్ హెచ్ ప్రవీణ్ (నిజాం న్యూస్)పూడిక మట్టి అనేది చెరువులు, నదులు మరియు ఇతర జలమయ ప్రాంతాలలో పేరుకుపోయిన మట్టి. ఇది అనేక విధాలుగా ఉపయోగించబడుతుందని ముఖ్యంగా వ్యవసాయం మరియు పర్యావరణం కోసం పూడిక మట్టి చాలా ఉపయోగమని జిల్లా ఉద్యాన మరియు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న వివరించారు పూడిక మట్టి ఉపయోగాలు పంట దిగుబడిని పెంచుతుంది: పూడిక మట్టిలో నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది మొక్కల పెరుగుదలకు సహాయపడుతుంది మరియు దిగుబడిని పెంచుతుంది నేల సారవంతం చేస్తుంది పూడిక మట్టిలో ఉండే సేంద్రియ పదార్థం నేల యొక్క సారవంతతను పెంచుతుంది. ఈ మట్టి నీటిని నిల్వ చేయడానికి సహాయపడుతుంది, ఇది మొక్కలకు అవసరమైన తేమను అందిస్తుంది రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తుంది:లిపూడిక మట్టిలో పోషకాలు ఉండటం వలన, రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చు పర్యావరణానికి సహాయపడుతుందిపూడిక మట్టిని ఉపయోగించడం వలన, రసాయనిక ఎరువుల వల్ల కలిగే పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతుంది పూడిక మట్టిని చెరువులలో నుండి తొలగించడం వలన, వచ్చే వర్షాకాలంలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. పంటల చీడపీడల బారి నుండి కాపాడుతుంది సూక్ష్మ పోషకాలు (జింక్, ఐరన్, మాంగనీస్, కాపర్, బోరాన్) చీడపీడల బారి నుండి మొక్కలను కాపాడుతాయి మట్టి ఆకృతిని మెరుగుపరుస్తుంది పూడిక మట్టిలో ఉండే సేంద్రియ పదార్థం మట్టి ఆకృతిని మెరుగుపరుస్తుంది, దీని ద్వారా మొక్కల వేర్లు బాగా పెరుగుతాయి. మొక్కల పెరుగుదలకు సహాయపడుతుందిపూడిక మట్టిలో ఉండే సూక్ష్మజీవులు మొక్కల పెరుగుదలకు సహాయపడతాయి చెరువు మట్టితో ప్రయోజనాలు ఈ మట్టితో చెరువు నిండుతుంది. వేసవిలో నీళ్లు తక్కువగా ఉండడం వల్ల ఈ మట్టిని పూడిక తీయడం వల్ల మళ్లీ వచ్చే ఏడాది చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. ఎక్కువ నీళ్లు నిలిచే అవకాశం ఉంటుంది. తద్వారా నీటి లభ్యత పెరుగుతుంది పూడిక మట్టితో పుట్టెడు లాభాలు తదితర పోషకాలు పూడిక మట్టిలో ఉన్నాయని పరిశోధనలో తేలింది. పూడిక మట్టి వాడకం వలన 50శాతం రసాయనిక ఎరువుల వినియోగం తగ్గును.చేనుకు చేవ చెరువుమట్టి. చెరువులలోని సారవంతమైన మట్టిలో ఎన్నో పోషకాలు ఉంటాయి పూడిక మట్టి పెరుగుతున్న మొక్కలకు పోషకాలను అందిస్తుంది. ఎందుకంటే ఈ మట్టి ప్రాంతం మొక్కలు పెరగడానికి అవసరమైన కార్బన్ మరియు నైట్రోజన్ అణువులను అందించడం ద్వారా ప్రధాన జీవ పోషకాల సైక్లింగ్‌ను చేస్తుందని వివరించారు.

# ఆదివాసులకు అండగా ఉంటాం : బడే నాగజ్యోతి



ఏటూరునాగారం జూన్ 17,(నిజం చెపుతాం ) : అడవిపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులకు ఇల్లు నిర్మించి సదుపాయాలు కల్పించాల్సిన ప్రభుత్వం నిర్ధాక్షిణ్యంగా ఇక్కడి నుంచి వెళ్లిపొమ్మంటే ఎలా అని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గం ఇన్‌చార్జి బడే నాగజ్యోతి ప్రశ్నించారు. ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు సమీపంలోని ఆదివాసులు వేసుకున్న గుడిసెలను అటవీశాఖ అధికారులు కూల్చివేసే ప్రయత్నం చేయడంపై నాగజ్యోతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సంబందిత ఆదివాసీ కుటుంబాలను ఆమె పరామర్శించి ధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ అడవి పై ఆధారపడి జీవించే ఆదివాసులను అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లలో ఉండగానే అటవీశాఖ అధికారులు యంత్రాలతో కూల్చివేసేప్రయత్నం చేశారని ఆరోపించారు. ఆదివాసీలను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఓట్లు దండుకునేందుకు ఇచ్చిన హామీలు మర్చిపోయారా అంటూ మంత్రి సీతక్కను ప్రశ్నించారు.జీవించి హక్కును అధికారులు కాలరాస్తున్నారని ఆదివాసులు జీవించకూడదా అంటూ ప్రశ్నించారు. అటవీశాఖ అధికారులు ఇలాంటి చర్యలు పునరావృతం చేస్తే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఆదివాసులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ , మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఖాజా పాషా, దున్నపునేని కిరణ్, కాళ్ళ రామకృష్ణ, కుమ్మరి చంద్రబాబు, ఆదివాసీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూరలో పాల్గొన్న ఆర్మీ సైనికులకు పాదాభివందనం చేసిన ములుగుసిఐ



గూడూరు ప్రతినిధి జూన్ 17 నిజం చెబుతాం గూడూరు మండలం వెంగంపేట గ్రామస్తులు బద్దుల సుధాకర్, నార్లపురం వినయ్ గంద్రకోట సాయికిరణ్ ను విశ్రాంత సైనికుడు ప్రస్తుతం ములుగు సీఐ శ్రీనివాస్ హర్ సైనిగర్ తిరంగా కార్యక్రమాన్ని మొదలుపెట్టి ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్నటువంటి సైనికులను వారి యొక్క తల్లిదండ్రులను సన్మానించి వారికి పాదాబి వందనాలు చేసినారు.

# గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో చేరేందుకు చివరి అవకాశం.ప్రిన్సిపాల్ శ్రీవాణి.

ఏటూరునాగారం(ములుగు) జూన్17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లాలోని ఏటురూనాగారంలో ఉన్న తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం దోస్త్ థర్డ్ ఫేస్ చివరి తేదీ జూన్ 19 వరకు ఉందని ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. శ్రీవాణి మంగళవారం ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, ఎంపీసీఎస్, బి జెడ్ సి, బీకాం ( జనరల్) బీకాం (సి ఏ) బి ఏ (హెచ్ఈ పి) ఎం బి జెడ్ సికోర్సులుఅందుబాటులో ఉన్నాయి.. ఈపూర్తి సమాచారం కోసం 8332864686,9515960845,ఈ నంబర్లకు సంప్రదించాలన్నారు.

# ఆర్థిక పరిస్థితుల్లో భార్యకు వైద్య సహాయాలు అందించలేక భర్త ఆత్మహత్య



గార్ల, జూన్ 17, నిజం న్యూస్: - గార్ల మండలం తిర్లపురం తండా గ్రామానికి చెందిన మాలోతు శ్రీను (46) సంబీ కలిగిన వ్యక్తి, గత కొన్ని నెలల నుండి తన భార్య అయిన జ్యోతి కి ఆరోగ్యం అసలు బాగా ఉండటం లేదని, పలు హాస్పిటల్ లో తిరిగి తిరిగి అనేక విధాలుగా డబ్బులు వెచ్చించి, ఆరోగ్యం కుదుటపడలేదని, ఇక ఆర్థిక స్తోమత లేక కొన్ని రోజులుగా మృతుడు బాధపడుతున్నాడని ఇట్టి విషయం మీద ఆర్థిక ఇబ్బందులకు గురయి శ్రీను నిత్యం మనస్థాపం చెందుతూ, శ్రీను జూన్ 16 రాత్రి సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి తన భార్య చీరతో ఫ్యాన్ కు ఉరేసుకొని చనిపోయినాడని ఆత్మహత్య చేసుకున్న శ్రీను అన్న మాలోత్ శంకర్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో దరఖాస్తు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు గార్ల ఎస్సై రియాజ్ పాషా తెలిపారు.

# ఆదివాసులకు అండగా ఉంటాం : బడే నాగజ్యోతి



ఏటూరునాగారం జూన్ 17,(నిజం చెపుతాం ) : అడవిపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులకు ఇల్లు నిర్మించి సదుపాయాలు కల్పించాల్సిన ప్రభుత్వం నిర్ధాక్షిణ్యంగా ఇక్కడి నుంచి వెళ్లిపొమ్మంటే ఎలా అని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గం ఇన్‌చార్జి బడే నాగజ్యోతి ప్రశ్నించారు. ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు సమీపంలోని ఆదివాసులు వేసుకున్న గుడిసెలను అటవీశాఖ అధికారులు కూల్చివేసే ప్రయత్నం చేయడంపై నాగజ్యోతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సంబందిత ఆదివాసీ కుటుంబాలను ఆమె పరామర్శించి ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ అడవి పై ఆధారపడి జీవించే ఆదివాసులను అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లలో ఉండగానే అటవీశాఖ అధికారులు యంత్రాలతో కూల్చివేసేప్రయత్నం చేశారని ఆరోపించారు. ఆదివాసీలను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఓట్లు దండుకునేందుకు ఇచ్చిన హామీలు మర్చిపోయారా అంటూ మంత్రి సీతక్కను ప్రశ్నించారు. జీవించి హక్కును అధికారులు కాలరాస్తున్నారని ఆదివాసులు జీవించకూడదా అంటూ ప్రశ్నించారు. అటవీశాఖ అధికారులు ఇలాంటి చర్యలు పునరావృతం చేస్తే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఆదివాసులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ , మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఖాజా పాషా, దున్నపునేని కిరణ్, కాళ్ళ రామకృష్ణ, కుమ్మరి చంద్రబాబు, ఆదివాసీలు, తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం పెద్ద చెరువులో రాత్రి వేళ అక్రమ మట్టి తోలకాలు..







**-శని,ఆదివారం అయితే చాలు మట్టి అక్రమార్కులకు పండగే.**
**-చెరువు దగ్గర ఎత్తయినా ప్రదేశంలో గుట్టలుగా మట్టి డంపులు ఏర్పాటు.**
**-ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి.**
**-చోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు.**

బయ్యారం:జూన్.16.(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో నామాలపాడు పరిధిలో ఆదివారం రాత్రి బయ్యారం పెద్ద చెరువు మట్టి కొంతమంది ఇటుక బట్టి వ్యాపారులు మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తొలకాలు సాగిస్తున్నారు.బట్టి యజమానులు వక్రమార్గంలో ప్రభుత్వ ఆదాయానికి రాయాల్టికి గండి కొడుతూ శనివారం, ఆదివారం రాత్రి వేళల్లో నిబంధనలు ఏవి మాకు లేవంటూ రాజు మార్గంలో రాత్రి వేళలో బయ్యారం పెద్ద చెరువులో మట్టిని రెండు జేసిబి యంత్రాల సహాయంతో మట్టి తొవ్వుతూ చెరువు పక్కనే ఉన్న మెట్ట ప్రాంతంలో మట్టిని గుట్టలుగా,డంపులుగా నిలువ చేసుకుంటున్నారు.దీని ద్వారా మైనింగ్ శాఖకు రావాల్సిన రాయాల్టీ లక్షల రూపాయిలకు గండిపెడుతున్నారు.అక్రమ మట్టి తోలకాలు అరికట్టవలసిన అధికారులు మీనా వేషాలు లెక్కడుతూ మాకేమీ పట్టవంటూ అక్రమ మట్టి తోలకాలపై కన్నెత్తి చూడకపోవడంపై మండల ప్రజలలో స్థానికులలో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.మండలంలో సుమారుగా 30 నుంచి 40 ఇటుక బట్టీలు తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి.వీటిలో కొన్ని బట్టీల యజమానులు,తమ రాజకీయ పలుకుబడి తో ఎటువంటి అనుమతి లేకుండా,తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.బట్టి వ్యాపారులు తమ మట్టి కోసం అనుమతుల లేకుండా చెరువు శిఖం భూములలో కొంతమంది ఎటువంటి సేద్యం చేయకున్నా గతంలో రెవెన్యూ అధికారులు సుమారుగా వందల మంది రైతులకు,నామలపాడు,రాయకుంట చెరువు, ముందు కొత్తగూడెం, సుద్దరేవు, కిష్టాపురం, కాచన పల్లి, మూలపోచారం గ్రామాల రైతులకు సాగు పట్టాలు ఇచ్చి ఉన్నారు.ఇదే అదునుగా భావించి శిఖం భూములలో సేద్యం కానీ భూములను రికార్డులలో చూపెట్టి మైనింగ్ శాఖ ద్వారా మట్టి అనుమతులు పొంది,తమకు కావలసిన మట్టిని మైనింగ్ శాఖకు రాయాల్టీ ద్వారా క్యూబిక్ మీటర్ కి 45 రూపాయలు చొప్పున మీ సేవ ద్వారా ఆన్లైన్ ద్వారా చెల్లించి మట్టిని తరలిస్తున్నారు.ఇంతవరకు బాగానే ఉన్నా, కొంతమంది నిబంధనలకు తూట్లు పొడుస్తూ,మైనింగ్ శాఖ,రెవిన్యూ,ఐబి శాఖ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారు.

### గుట్టలుగా మట్టి డంపులు..!

చెరువులో మట్టిని పలుచోట్ల డంపులుగా నిలువ చేసిన మట్టి సుమారుగా 1500 నుండి 2000 ట్రాక్టర్ ల మట్టి డంపులుగా నిల్వ చేసి, నిలువచేసిన మట్టి ని బట్టి యజమానులు, తమ తమ భట్టిలలో ఉన్న మట్టి వాడకం తర్వాత,నిల్వ చేసిన మట్టిని (డంపులను) అన్ సీజన్ టైములో ట్రాక్టర్ లతో వారి,వారి బట్టీలకు తరలించనున్నట్లు స్తానికులు ఆరోపిస్తున్నారు.

### ఇరిగేషన్ అధికారి కృష్ణ వివరణ కోరగా....

బయ్యారం చెరువు మట్టి అనుమతులపై ఇరిగేషన్ శాఖ ఎటువంటి అనుమతులను మంజూరు చేయలేదు.చెరువు శిఖం భూములలో గతంలో రెవెన్యూ అధికారులు మట్టి కోసం రైతుల పట్టా శిఖం భూములలో మట్టి అనుమతులు ఇచ్చారు.మట్టి విషయంపై మాకేమి సంబంధం లేదు. మహబూబాబాద్ జిల్లా మైనింగ్ అధికారి వెంకటరమణను వివరణ కోరగా..బయ్యారం చెరువు మట్టి అక్రమ తోలకాలపై వివరణ కోరగా మే 14 నుండి మే 30 వరకు నామాలపాడు ఇటుక బట్టి వారు ఏడుగురు మాత్రమే మా నుండి అనుమతి తీసుకుని ఒక్కొక్కరు 300 నుండి 500 క్యూబిక్ మీటర్లకు మాత్రమే ఆన్ లైన్ ద్వారా అనుమతి పొంది మట్టి తీసుకున్నారని,ఈ మధ్యకాలంలో ఎవరికి మా శాఖ నుండి మట్టి అనుమతులు మంజూరు చేయలేదు. ఎవరైనా రాత్రి సమయంలో చెరువు శిఖం భూమిలో అక్రమ మట్టి తోలకాలు చేసినట్లయితే,వారి అక్రమ డంపులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,చర్యలు తీసుకునేందుకు,తాహశీల్దార్ కు ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని దీనిపై రెవెన్యూ ,పోలీస్,ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా రైడింగ్ నిర్వహించి,యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

### బయ్యారం మండల తాహశీల్దార్ నాగరాజు వివరణ కోరగా.....

బయ్యారం పెద్ద చెరువు పరిధిలో ఈ సంవత్సరం జూన్ 1 నుండి నేటి వరకు ఎవరికీ శిఖం రైతులు పట్టా భూముల నుండి మట్టి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోలేదు.ఎవరు మట్టి అనుమతులు పొందలేదు.ఎవరైనా అక్రమ మట్టితోలకాలు నిర్వహిస్తే,రెవిన్యూ యాక్ట్ ప్రకారం, వాహనాలను సీజ్ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

# లబ్ధిదారిని గృహ నిర్మాణం కోసం ముగ్గు పోసి కార్యక్రమంలో పాల్గొన్న అధికారి

మహబూబాబాద్ జూన్ 17, టౌన్ రిపోర్టర్ హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అమలుపైక్షేత్రస్థాయిలో నిమగ్నమైన ప్రత్యేక అధికారులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు జిల్లాలో 90% గ్రౌండింగ్, మార్కింగ్ పూర్తిచేసుకుని వేగంగా పనులు కొనసాగుతున్నాయి మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలో పనుల పురోగతినీ పరిశీలించి నిర్మాణ పనులు ముగ్గు పోయడం ప్రారంభించి, స్థానిక పంచాయతీ కార్యదర్శులు అసిస్టెంట్ ఇంజనీర్లు సంబంధిత విభాగాల సిబ్బందితో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పనులు చురుకుగా కొనసాగేందుకు చర్యలు తీసుకుంటున్నారు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కావలసిన అన్ని వసతులు సౌకర్యాలను కల్పిస్తూ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించారు,అందులో భాగంగానే ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై నివేదికలు పురోగతి తెలుసుకొని ఆలస్యం అయిన చోట స్వయంగా ఆయన పర్యవేక్షిస్తున్నారు ఈరోజు డోర్నకల్ మండలం ప్రత్యేక అధికారి నరసింహస్వామి లబ్ధిదారుని గృహ నిర్మాణం కోసం ముగ్గు పోసిన కార్యక్రమంలో పాల్గొన్నారు ఇనుగుర్తి మండల ప్రత్యేక అధికారి ఎస్.కృష్ణవేణి మండల కేంద్రంలోని సుప్పరి పుష్ప భర్త వెంకన్న ఇందిరమ్మ లబ్ధిదారుని గృహానికి భూమి పూజ చేసి ముగ్గు పోశారు, అనంతరం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు, పాఠశాలలు పునర్ ప్రారంభం ఐన నేపథ్యంలో వసతి గృహంలోని తరగతి గదులు, డైనింగ్ హాల్, టాయిలెట్స్, పరిసరాలను ఆమె పరిశీలించారు ప్రభుత్వం అందించే డైట్ మెనూ ప్రకారం పక్కాగా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆమె కోరారు ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక శ్రద్ధ వహించి కార్యక్రమాలు లక్ష్యాలను పూర్తి చేయాలని ఇప్పటికే సంబంధిత ప్రత్యేక అధికారులను కలెక్టర్ ఆదేశించారు, తెలంగాణ ప్రభుత్వం రైతు భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన రైతు రెవెన్యూ సదస్సుల ను జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుంది ప్రస్తుతం భూ సమస్యలు ఉన్న రైతులు వారి నుండి దరఖాస్తులు స్వీకరించి ఆన్లైన్లో నమోదు చేసి ప్రభుత్వము నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చిన తర్వాత వాటి దరఖాస్తులను పరిష్కరించడం కోసం చర్యలు తీసుకోవడం



జరుగుతుంది ఎడ్యుకేషన్, హెల్త్, న్యూట్రిషన్, సానిటేషన్ తదితర అంశాలపై అన్ని విభాగాల సిబ్బంది జిల్లా యంత్రాంగం (మిషన్ మూడ్) యుద్ధ ప్రతిపదికన పనులు నిర్వహిస్తుంది వరుస సమీక్షలు, సమావేశాలు, నివేదికలతో ప్రత్యేక అధికారులు హౌసింగ్ రెవెన్యూ అన్ని విభాగాల సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారూ.

# సింగరేణి కార్మికుల నివాసాలకు మురికి నీరు సరఫరా చేస్తూ.. కార్మికుల పట్ల వివక్షత చూపిస్తున్న సింగరేణి యాజమాన్యం

రామగుండం జూన్ 17, (నిజం న్యూస్)సింగరేణి కార్మికుల క్వాటర్లకు సురక్షిత మంచినీటి సౌకర్యం అందించేందుకు శాశ్వత పరిష్కారం దిశగా కార్మిక సంఘాలు పోరాడాలి..అపరిశుభ్రత నీటితో.. రోగాల బారిన పడుతున్న కార్మికులు కార్మిక కుటుంబాలుప్రజా ప్రతినిధులు, ప్రభుత్వాలు మారినా ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న కార్మికుల బ్రతుకులు మాత్రం బాగుపడడం లేదు.సింగరేణి కార్మికుల క్వాటర్లకు మున్సిపల్ నీటిని ఎందుకు ఇవ్వరు..?ఈదునూరి నర్సింగ్ డిమాండ్సింగరేణి సంస్థ పరిధిలోని ఆర్జీ వన్, ఆర్జి 2, ఆర్జీ 3 ఏరియాలో సింగరేణి సంస్థలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు సింగరేణి యాజమాన్యం రోజువారిగా సరైన మంచినీటి సౌకర్యం అందించకుండా కార్మికుల పట్ల వివక్షతకు కు గురిచేస్తూ,వారిని అనేక ఇబ్బందులకు గురిచేస్తూ ఉన్నది. సింగరేణి వ్యాప్తంగా కార్మికుల క్వార్టర్లకు నిత్యం రోజు వారిగా సరఫరా చేసే మంచినీటి సౌకర్యం ప్రతిరోజు అపరిశుభ్రంగా.. మురుకు నీటిని సరఫరా చేయడంతో కార్మికులు వారి కుటుంబ సభ్యులు అనేక రోగాల బారిన పడుతూ అలర్జీ,దురద లతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.సింగరేణి సంస్థలో.. పనిచేస్తున్నటువంటి కార్మికులు తమ రక్తాన్ని చెమటగా..మలుచుకొని ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సింగరేణి సంస్థకు కోట్లాది రూపాయలు లాభాలను అర్జిస్తూ,పెడుతున్న కార్మికులకు వారి నివాసాలకు (క్వార్టర్లకు) ఇప్పటివరకు పరిశుభ్రమైన ఫిల్టర్ చేసిన కనీస మంచినీటి సౌకర్యం కూడా అందించకుండా,సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరం సిగ్గుచేటు కరం.కార్మికుల క్వార్టర్లకు నిత్యం రోజువారీగా సరఫరా అయ్యే మంచినీరు మురికిగా రావడంతో



కార్మికుల పిల్లలు వారి కుటుంబ సభ్యులు రోజువారీగా స్నానాలకు సింగరేణి నీటిని వాడుతూ... రోగాల బారిన పడుతూ..పిల్లలు చిన్న వయసులోనే..తెల్ల వెంట్రుకలతో..చర్మం ముడుతలతో పెద్దవారీగా కనిపించడం దురదృష్టకరం.కార్మికులు ప్రతిరోజు త్రాగునీటి కోసం 50 రూ. వెచ్చించి మినరల్ వాటర్ క్యాన్లను కొనుగోలు చేస్తూ.. త్రాగడం ద్వారా,కార్మికులు వారి కుటుంబ సభ్యులు మోకాళ్ళ కీళ్ల నొప్పులతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మా దృష్టికి తీసుకురావడం జరిగింది.సింగరేణి వ్యాప్తంగా ప్రజా ప్రతినిధుల గెలుపు కోసం ముఖ్య భూమిక పోషిస్తున్న సింగరేణి కార్మికుల శ్రేయస్ కోసం పాటుపడుతున్న కార్మిక సంఘాలు,గుర్తింపు సంఘాలు ఇప్పటికైనా గుర్తెరిగి కార్మికుల నివాసాలకు వారి క్వాటర్లకు శాశ్వతంగా..మంచినీటి సౌకర్యం అందించేందుకు శాశ్వత మంచినీటిని అందించేందుకు పరిష్కారం దిశగా.. పోరాడాలని,సింగరేణి కార్మిక సంఘాలనుఈదునూరి నర్సింగ్ కోరారు.సింగరేణి వ్యాప్తంగా ఆయా నియోజకవర్గాలలో గెలుపొందిన ప్రజా ప్రతినిధులు సింగరేణి కార్మికుల నివాసాలకు (క్వాటర్లకు) కూడా మున్సిపల్ మంచి నీటిని ఒక గంట పాటుగా సురక్షిత మంచి నీటిని అందించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నాను.లేనిపక్షంలో సింగరేణి వ్యాప్తంగా..కార్మికులు వారి కుటుంబ సభ్యులతో పలు ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరిస్తున్నాము.ఈదునూరి నర్సింగ్.

# మండల పరిషత్ ప్రాథమికోనత పాఠశాల పుస్తకాల పంపిణీ



ఏటూరునాగారం జూన్ 17,(నిజం చెపుతాం): ఏటూరునాగారం మండలం లోనీ రోహీర్ పాఠశాలలో ఈ విద్యాసంవత్సరం నుండి 1వ -7వ తరగతుల విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం లో డిజిటల్ ఎడ్యుకేషన్ మరియు ఉచితంగా యూనిఫామ్స్, నాట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ ఇవ్వటం జరిగింది. ఈ పాఠశాలలో మంచి నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నందున ౦5 - 14 వయస్సు గల పిల్లలు మా పాఠశాలలో ప్రవేశం పొందాలని ప్రధానోపాధ్యాయులు హాట్కా స్వామ్మి అనటం జరిగింది. ఈ కార్యమంలో ఉపాధ్యాయులు మరియు అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు...

# మా డబ్బులు మాకు చెల్లించండి అని కొత్తగూడ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ధర్నా

కొత్తగూడ మండల రిపోర్టర్ జూన్ 17(నిజం న్యూస్)కొత్తగూడ మండల కేంద్రంలో చల్లా నారాయణరెడ్డి అనే వ్యక్తి తమను రెండు సంవత్సరాలుగా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండలానికి చెందిన రామన్నగూడ. లాడాయిగడ్డ గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు కొత్తగూడ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ధర్నా చేశారు.కొత్తగూడకు చెందిన బీరవెల్లి కరుణాకర్ కిరాణంషాప్ అనే వ్యక్తి కి గతంలో అప్పులుగా ఇచ్చిన రైతులు బీరవెల్లి కరుణాకర్ ఐపి పెట్టడంతో అతనికి చెందిన పెగడపల్లి క్రాస్ మిల్లు అమ్మగా వచ్చిన 18 లక్షల రూపాయలను మధ్యవర్తి గా చల్ల నారాయణరెడ్డి వద్ద ఉంచుకొని రైతులకు ఇవ్వకుండా తన సొంత అవసరాలకు వాడుకున్నారని ఆరోపణ.లక్షకు 18 వేల రూపాయలు చెల్లిస్తామని మీ దగ్గర ఉన్న అప్పు పత్రాలను ఇచ్చిన వాళ్లకే డబ్బులు ఇస్తానని నారాయణరెడ్డి అంటున్నాడని బాద్యులు తెలిపారు. 18 మంది ఉన్నామని మాకు 19 లక్షలు రావాలిని ఆయన దగ్గర ఉన్న 18 లక్షలు మాకు ఇస్తే మేమే పంచుకుంటామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారపెద్ద మనుషులు తీర్మానం చేసిన లక్షకు 18 వేలు చెల్లిస్తానని నారాయణ రెడ్డి తెలిపారు.

# టాస్క్ రీజినల్ సెంటర్ లో శిక్షణ పొందిన నిరుద్యోగ యువతకు జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము).

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ఏటూరునాగారం(ములుగు) జూన్17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులుజిల్లా కేంద్రం లోని టాస్క్ రీజినల్ సెంటర్ లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో శిక్షణ పొందిన ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, పి.జి. విద్యార్థులకు, ప్రైవేటు రంగములో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు తేది: 19-06-2025 గురువారం నాడు ఉదయం. 10.00 గంటలకు జిల్లా కేంద్రంలోని టాస్క్ రీజినల్ సెంటర్ కార్యాలయంలో నందు జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రం లో టాస్క్ రీజినల్ సెంటర్ ను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతలో ప్రతిభ నైపుణ్యాలుపెంపొందించడానికి టాస్క్ ద్వారా శిక్షణ ఇవ్వడం రిగిందని, శిక్షణ పొందిన నిరుద్యోగ యువతకు హైదరాబాద్, ములుగు, వరంగల్ లలోనిసాబిక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్,టాటా స్ట్రీవ్, జస్ట్‌డియల్, జహ్నవి కమ్యూనికేషన్, ఫైనానెన్స్, షాన్ముక్ బయో ఆర్గానిక్స్, ముథూట్ మైక్రోఫిన్ లిమిటెడ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఆదిత్య ఆర్గానిక్ ఈ సి ఓ టెక్నాలజీ, సొల్యూషన్స్, దెవలపర్ల కంపెనీ లలో.....ట్రైనీ, ప్రాసెస్ అసోసియేట్, హెచ్ఆర్ రోల్స్, ట్రైనీలు, బిడిఇ, ప్లేస్‌మెంట్ మేనేజర్, నాన్ వాయిస్ ప్రాసెస్, సాఫ్ట్‌వేర్ డెవలపర్, డిజిటల్ మీడియా ఎగ్జిక్యూటివ్స్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, కాల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్, ఫుడ్ అండ్ పానీయాలు స్టీవార్డ్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ మరియు బిడిఇ, టెలి సేల్స్, హెచ్ఆర్ రిక్రూటర్లు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జి క్యూటివ్స్, సేల్స్ఆఫీసర్లు,టెలి-మార్కెటింగ్ ఆఫీసర్లు, ఫీల్డ్ సేల్స్ ఆఫీసర్లు, సేల్స్ ఎగ్జిక్యూటిబిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ అడ్మిన్ ఎగ్జిక్యూటివ్, ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, గ్రూప్ లీడర్, టీమ్ లీడర్, ట్రైనీ అసోసియేట్, టెలి-కాలర్లు, మార్కెటింగ్ మేనేజర్లు, %ఽ% బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివా ళీలను భర్తీ చేస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు కలెక్టర్ కు తెలియజేసినారు.ఈ యొక్క జాబ్ మేళా అవకాశాన్ని జిల్లా కేంద్రం లోని టాస్క్ రీజినల్ సెంటర్ లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో శిక్షణ పొందిన ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని వారి యొక్క కుటుంబానికి తోడ్పాటుగా ఉండి సమాజంలో ఒక గౌరవప్రదంగా గుర్తింపుతో జీవించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.ఇతర సమాచారం కొరకు ములుగు టాస్క్ సెంటర్ కోఆర్డినేటర్ మురళి సెల్ నెంబర్. 96184 49360 కు సంప్రదించగలరు.

# పేదవారిని తగు విధంగా ఆదుకుంటున్న రామ్ కుమార్.



గార్ల, జూన్ 17, నిజం న్యూస్: - గార్ల మండలంలోని అంజనాపురం గ్రామంలో కొద్ది రోజుల క్రితం అనారోగ్య సమస్యతో అనేక నెలలుగా బాధపడుతున్న కడు పేదవారైనా వాంకుడోత్ మంగీలాల్ మృతిచెందినందున, వారి యొక్క కుటుంబ పరిస్థితి దయనీయంగా ఉందని గమనించిన సోషల్ భావాలు కలిగిన, నలుగురు సహాయం చేసే గుణం కలిగిన భూక్యా రాంకుమార్ తన వంతుగా బియ్యం తదితర సామాగ్రి దశదిన కార్యక్రమాల్ని ఉపయోగించుకోవాలని పెద్దల సమక్షంలో సహాయం అందజేశారు. కడు పేదవారినీ మానవతాదృక్పథంతో ఉన్నత స్థాయిలో ఉంటున్న వారు తగు తోచిన సహాయం చేసి ఆదుకోవాలని రామ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు, బంధువులు, పాల్గొన్నారు. ఆపదలో ఉన్న వారిని రామ్ కుమార్ తగిన విధంగా సహాయం అందిస్తున్నందుకు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

# పేదవాడి కలను సాకారం చేస్తున్నాం.





**- ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు.**

ఏటూరునాగారం(ములుగు) జూన్17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో::పారదర్శకంగా,పార్టీలకతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు.మంగళవారం వాజేడు రైతు వేదిక లో, వెంకటాపురం మార్కెట్ యార్డులో వేరు వేరు గా వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అందజేశారు.ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని అన్నారు. వాజేడు, వెంకటాపురం మండలంలలో ఏ ఒక్కరికీ ఇల్లు రాలేదని అన్నారు. పేదవాడి కల సాకారం చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. మండలంలలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామం లో ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం జరుగుతోందని తెలిపారు. మొదటి దఫాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేయడం జరుగుతుందని, రానున్న నాలుగేళ్లలో ప్రతి ఒక్క పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను నిర్విరామంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థాయిలో ఉందని, ఇందుకు ప్రభుత్వం, అధికారుల కృషి ఎంతగానో ఉందని తెలిపారు. సోషల్ మీడియాలో కొంతమంది ప్రభుత్వం పై చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు ల చొరవతో ఈ నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే బేస్మెంట్ లెవల్ కు చేరిన ఇండ్లకు సంబంధించి సొమ్ము ఖాతాలో జమ చేసామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే ముందు పంచాయతీ సెక్రటరీదృష్టిలో ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి డి సూర్య నారాయణ, మండల ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారేస్టు పోలీసుల దౌర్జన్యాలను ఖండించండి

**- ఏజెన్సీ గ్రామాల్లో దళిత గిరిజనులు నివసించే హక్కు లేదా...?**

**- ఏజెన్సీ దళితుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిప్పనపల్లి సుదర్శన్**



ఏటూరునాగారం జూన్ 17,(నిజం చెపుతాం)ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన గుత్తి కోయలు గుంపులు గుంపులుగా వచ్చివేలాది మంది ములుగు జిల్లా లోని వివిధ మండలాల్లోనీ గ్రామాల సమీప అటవీ ప్రాంతాలలో నివాసాలను ఏర్పాటు చేసుకొని ఉంటున్నారు వలస వచ్చిన గుత్తి కోయలు వారు నివాసం ఉంటున్న అటవీ ప్రాంతంలో వందలాది ఎకరాల దట్టమైన అడవిని విచ్చల విడిగా నరికి పోడు వ్యవసాయం చేస్తున్నారు ఈ విషయం స్థానికంగా ఉండే పారెస్ట్ అధికారులకు పోలీసులకు కళ్ళకు కట్టినట్లు కనపడ్డ కూడా వారిని ఏమి అనకుండా వారిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా కళ్ళప్పగించి చోద్యం చూస్తున్నారు అంతే కాకుండా ప్రతిరోజూ పారెస్ట్ అధికారులు పోలీసులు వారు నివాసం ఉండే గూడాలను సందర్శించి వారి యోగ క్షేమాలు తెలుసుకుని వారికి కావలసిన సౌకర్యలు చేస్తున్నారు గుత్తియ గూడాలకు సోలార్ విద్యుత్ సౌకర్యం వైద్య సదుపాయం నిత్యావసర వస్తువులు ఏర్పాటు చేస్తున్నారు వారికి చేదోడు వాదోడుగా వ్యవహరిస్తున్నారు కానీ ఈ గడ్డపై పుట్టి ఈ గడ్డపై పెరిగిన ఈ ప్రాంత దళిత గిరిజనులకు ప్రజలు మాత్రం గ్రామ సమీప అటవీ ప్రాంతంలో జీవించడానికి చిన్న చిన్న గుడిసెలు వేసుకొని బ్రతుకుతుంటే మాత్రం పారస్ట్ అధికారులకు పోలీసులకు కళ్ళు కుట్టినట్లు అయి దళిత గిరిజన నిరుపేదలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు నిరుపేదల దళిత గిరిజనుల గుడిసెలను కూల్చడానికి జేసిబిలను ఉపయోగించి కూల్చుతున్నారు వారిపై లాటిదెబ్బలు బుట్ల తన్నులు తుపాకులతో బెదిరింపులు పేదల జీవితాలను చిన్న భిన్నం చేస్తూ వారిపై కేసులు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారు.ఇదెక్కడి న్యాయంపొరుగు రాష్ట్రం నుంచి వలస వచ్చిన గుత్తికోయలకు ఒక న్యాయం ఈ గడ్డపై పుట్టి పెరిగిన దళిత గిరిజనులకు ఒక న్యాయమా? ఇదేనా ప్రభుత్వ పక్షపాత వైఖరి ఓట్లకోసం నాటకాలు ఆడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పుడు కళ్ళు మూసుకుని పోయాయా లేక కళ్ళు నెత్తికెక్కి తమాషా లాడుతున్నారా ! అని ఏ డీ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పనపల్లి సుదర్శన్ అన్నారు. అటవీ ప్రాంతంలో జీవిస్తున్న ఈ ప్రాంత ప్జలపై పారెస్టు అధికారులుకాని పోలీసులు కాని దౌర్జన్యాలకు పాల్పడితే ప్రజల తిరుగుబాటు తప్పదు ఇందుకు ఏటూరునాగారం సమీపంలో జరిగిన సంఘటనే ఉదాహరణ ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలి పారెస్ట్ పోలీసుల అధికారుల తీరు మారాలి పొరుగు రాష్ట్రం నుండి వలస వచ్చిన గుత్తి కోయల జీవనం కోసం ప్రభుత్వం అధికారులు ఏ విధంగానైతే తగు చర్యలు తీసుకుంటున్నారో అదే విధంగా అటవీ ప్రాంతాలలో జీవిస్తున్న ఈ ప్రాంత దళిత గిరిజనుల పేద ప్రజలకు కూడా అదే విధమైన సౌకర్యాలు కల్పించడంలో ముందు వరుసలో ఉండాల్సిన అవసరం ఉన్నదని ఏ డీ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పనపల్లి సుదర్శన్ అన్నారు.

# గుడుంబా అమ్మకం కేంద్రాలపై దాడులు





గూడూరు ప్రతినిధి జూన్ 17 నిజం చెబుతాం గూడూరు మండలం వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి అంజన్ రావు ఆదేశాలు మరియు మహబూబాబాద్ డి పి ఈ ఓ బి కిరణ్ గారి ఆదేశాల మేరకు, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గూడూరు మండలం లోని అప్ప రాజు పల్లి, దుబ్బగూడం గ్రామాల్లో వరంగల్ ఎన్ఫోర్స్మెంట్, మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్ మరియు గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది నాటు సారాయి అమ్మకం కేంద్రాలపై దాడులు నిర్వహించడం జరిగింది.ఈ దాడులలో 5 కేసులు నమోదు చేసి, 13 మందిని అదుపులోకి తీసుకోవటం జరిగింది, 37 లీటర్ల నాటు సారా, 7 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని, 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది. అదుపులోకి తీసుకున్న వారిని గూడూరు తహసిల్దార్ శ్రీమతి నాగ భవాని గారి ముందు బైండోవర్ చేయటం జరిగింది...వారి వివరాలు1) షేక్ యాస్మిన్, అప్ప రాజు పల్లి, 2) దేవులపల్లి సాలమ్మ, అప్ప రాజు పల్లి.3) మల్లె బోయిన వీరయ్య, అప్ప రాజు పల్లి4) ధరావత్ లాలు, అప్ప రాజు పల్లి 5) నోముల శోభ, అప్ప రాజు పల్లి 6) మన్నెం కరుణాకర్, అప్ప రాజు పల్లి 7) పింద్రాల భూషమ్మ, అప్ప రాజు పల్లి 8) ధరం సోత్ విజయ, . దుబ్బ గూడెం 9) ధరం సోత్ కమిలి, దుబ్బ గూడెం10) ధరం సోత్ స్వరూప, . దుబ్బ గూడెం11) భూక్య మౌనిక, దుబ్బ గూడెం 12) పూనెం వెంకన్న, . దుబ్బ గూడెం 13) ఆలేటి చెన్నమ్మ, అప్ప రాజు పల్లిఈ దాడులలో వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ సిహెచ్ నాగేశ్వరరావు, ఎస్సై రజిత, మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్ ఎస్సై ఆర్. కిరీటి అలాగే గూడూరు సీఐ ఎన్. బిక్షపతి, ఎస్సై ఎస్. రాజేశ్వరి మరియు వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది మరియు గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర మరియు ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తున్నాము. విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.

# గిరిజన వాసులకు మంత్రి సీతక్క భరోసా

**- అటవీశాఖ, పోలీస్ శాఖ, కెకె గూడెం వాసులకు నిన్న జరిగిన దాడి ఘటనపై మంత్రి సీతక్క విచారణ**

**- కె కె గూడెం వాసులకు ఇంటి స్థలాలు వచ్చేలాగా తప్పకుండా న్యాయం చేస్తామని మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా హామీ ఇచ్చిన మంత్రి సీతక్క**



ఏటూరు నాగారం జూన్ 17, (నిజం చెపుతాం)ఈ రోజున రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గారి ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలం, శంకరాజుపల్లి కే కే గూడెం వాసులను కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ అటవీ శాఖ, పోలీస్ శాఖ, కే కే గూడెం వాసులకు నిన్న జరిగిన దాడి ఘటన పై స్పందించి మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లామని మంత్రి సీతక్క సంబందిత పై అధికారుల ద్రుష్టి కి తీసుకెళ్తున్నారని తప్పకుండ న్యాయం చేస్తారని హామీ ఇవ్వడం జరిగిందని, దాడులకు పాల్పడకూడదని, శాంతియుతంగా పోరాటం చేపట్టాలని తప్పకుండా ఇంటి స్థలాలు ఇప్పించే విధంగా సీతక్క చూస్తారని తెలిపారు.ఏదైనా సమస్య ఉంటే శాంతియుతంగా మాట్లాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా, మండల, గ్రామ నాయకులు, మహిళలు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజప్రతినిధులు,కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు నష్టపరిహారం పంపిణీ

**- ఇప్పటి దాకా మొత్తం 150 మందికి చెక్కులు అందజేశాం**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



వేములవాడ,జూన్ 17,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటిదాకా వేములవాడలోని 150 మందికి చెక్కులు అందజేసినట్లు ఆర్డీవో తెలిపారు. వేములవాడ లోని ఇంకా చాలా మంది నష్టపరిహారం చెక్కులు తీసుకునేందుకు సుముఖంగా ఉన్నారని, వారికి అందజేస్తామని ఆర్డీవో చెప్పారు.కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోదురుపాక,విలాసాగర్ లోఅమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



వేములవాడ,జూన్ 17,(నిజం చెపుతాం)బోయినపల్లి మండలం కోదురుపాక విలాసాగర్ లో సిడిపిఓ సౌందర్య సూపర్వైజర్ శంకరమ్మ నిర్మల ఆదేశాల మేరకు విలాసాగర్ ఫస్ట్ అంగన్వాడి సెంటర్లో అక్షరాభ్యాస కార్యక్రమం ఆరవ నెల పూర్తయిన బాలింత పిల్లలకు బాలమృతంతో అన్న ప్రసన్న చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి తల్లులు స్కూల్ టీచర్స్ అంగన్వాడీ టీచర్స్ శైలజ రాజేశ్వరి లక్ష్మీబాయి వజ్రమ్మ కవిత మిగతా తల్లులు పాల్గొనడం జరిగింది. కొదురుపాక సెక్టర్ ఒకటవ మరియు నాలుగవ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ నిర్మల ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం నిర్వహించారు పిల్లలకు కొత్త పలకలు ఇచ్చి అక్షరాభ్యాసం చేశారు ఇక్కడ అంగన్వాడి టీచర్లు పద్మ చంద్రకళ ఆయాలు పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ బందోబస్తు తో మూడో రోజు కొనసాగుతున్న రోడ్ల విస్తరణ పనులు



వేములవాడ,జూన్ 17,(నిజం చెపుతాం)తెలంగాణలోని దక్షణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు వెడల్పు పనులు గత మూడు రోజుల నుండి ప్రారంభించారు.నిర్వాసితులందరికీ నష్టపరిహారం చెల్లించి పనులు ముమ్మారంగా కొనసాగుతున్నాయి.వివిధ శాఖల అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్న విస్తరణ పనులు.రాజన్న ఆలయ పరిసరాలలో కొనసాగుతున్న 144 సెక్షన్.ఇప్పటికే 100 మందికి పైగా పరిహారం చెక్కులు తీసుకున్న బాధితులు.విద్యుత్ సరఫరా నిలిపివేసి నిర్మాణాలు తొలగిస్తున్న సిబ్బంది. భారీ బందోబస్తు ఏర్పాటుచేసిన పోలీస్ అధికారులు.

# దాతల సహకారంతో 1516 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



వేములవా డ జూన్ 17,(నిజం చెపుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1516 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో మంగళవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద ఫేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా పుట్టినరోజు సందర్భంగా జగిత్యాల జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ఏ టి ఓగా విధులు నిర్వహిస్తున్న వొడ్నాల నర్సింగరావు ఉమారాణి దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పాత సంతోష్, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు..



**- ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 17 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా విద్యా అధికారి (డీఈవో) ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.వారితో మాట్లాడుతూ విద్యాపర్తి గా పేరుగాంచిన మన వనపర్తి జిల్లా అధికారుల సమన్వయ లోపం వల్ల,బాధ్యతా రహితంగా ఉన్న ఉపాధ్యాయుల లోపాల వలన వనపర్తి జిల్లా మొన్నటి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తెలంగాణ రష్టంలో 29 వ స్థానం లో వనపర్తి జిల్లా ఉండడం చాలా బాధాకరం అవమానకరం.సెలవులు ముగించుకొని మళ్ళీ కొత్తగా పునరావృతం కాబోతుంది మన విద్యారంగ వ్యవస్థలు. కావున బాధ్యత యుతంగా మీరు మీ బృందం పటిష్టమైన నియమ నిబంధనల ద్వారా విద్యార్థులకు మంచి నాణ్యతమైన విద్యా ను అభ్యసించాలని ఎన్ ఎస్ యు ఐ తరుపున డిమాండ్ చేస్తున్నాం .అంతే కాదు రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి విడుదల చేసిన పథకాలు, మంజూరు చేసిన నిధులు సరైన క్రమం లో ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాలకు అందుతున్నాయా లేదా అని చూడాలని , ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాల లలో మరుగుదొడ్లు,పై కప్పులు , మంచినీటి సరఫరా భోజన వసతులు , సరైన క్రమంలో ఉన్నాయా లేదా అని పర్యవేక్షించాలని లేని యెడల కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు గంధం కుమార సంగక్కర, అనిల్ కుమార్ , ఎంజీ నబీల్,శివ,దిలీప్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పాల్గొన్నారు .

# శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణోత్సవం





వేములవాడ,జూన్ 17,(నిజం చెపుతాం)శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ అలయమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలోశ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణోత్సవంశ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ అలయమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో : 13-06-2025 శుక్రవారం నుండి తేది:17-06-2025 మంగళవారం వరకు లోకకళ్యాణార్థం అధ్యయనోత్సవాలు నిర్వహించారు ఈరోజు మంగళవారం 17-06-2025 న ఉదయంగం. 11.55ని లకు శ్రీరుక్మిణీసత్యభామ సమేత శ్రీ వేణు గోపాలస్వామి వారి కళ్యాణోత్సవము "భక్తోత్సవము ఆలయ అర్చకస్వాములుప్రధాన అర్చకులు నమిలికొండ ఉమేష్ శర్మ ( స్థాన చారి ఇంచార్జ్), ప్రధాన అర్చకుడు సురేష్‌గణేష్ శర్మ ,శివశర్మ, మరిగంటి గిరి,లు వైభవంగా నిర్వహించారు అనంతరం పూర్ణాహుతి -సదస్యం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.రాత్రిగం.8.30ని. లనుండి ఏకాంత సేవతో ఉత్సవ సమాప్తి జరుగును.ఈకార్యక్రమంలో కన్యాదాతలుగా రాచకొండ భాను, క్రాంతి దంపతులు వ్యవరించారు,ఆలయ ఈఓ రాధభాయ్ ,పర్యవేక్షకులు వుడెపు రాజుపాల్గొన్నారు.

# రాజన్న ఆలయ నూతన ఈవో రాధా బాయికి ఘన సన్మానం

**- రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్, వేములవాడ**



వేములవాడ,జూన్ 17,(నిజం చెబుతాం)ఇటీవల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము, వేములవాడ కు నూతనంగా కార్యనిర్వహణాధికారి గా బాధ్యతలు చేపట్టిన రాధా బాయిని ఆలయ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యం లో ఉద్యోగులందరూ కలిసి కూరగాయల శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు.అర్చక ఉద్యోగుల బృందం ఈఓకి వేదోక్త ఆశీర్వచనం అందజేయగా, మినిస్టీరియల్ సిబ్బంది నూతన ఈఓకి పుష్ప గుచ్చం అందజేశారు.ఇట్టి కార్యక్రమం లో వివిధ క్యాడర్ లకు చెందిన ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పారా లీగల్ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం






**- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజిని**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 17 (నిజం చెపుతాం)పారా లీగల్ వాలంటీర్లకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి జిల్లా పట్టణంలో జిల్లా న్యాయస్థాన ప్రాంగణంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పనితీరును వివరిస్తూ అదేవిధంగా సమావేశాలను ఏర్పర్చి ప్రజలలో, విద్యార్థులలో ఏ విధంగా సంస్థ అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు. అదేవిధంగా జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలతో నిర్వహిస్తున్న వివిధ స్కీముల గురించి వివరిస్తూ లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్, లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ మెంటల్ ఇల్లేస్ పర్సన్స్, బాల్యవివాహాల గురించి ఆశ, డ్రగ్ అవేర్నెస్ గురించి ధావన్ వంటి స్కీం లలో అధికారులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లతో కలిపిన కమిటీలను ఏర్పరిచి వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి బాధితులకు సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమైన పారా లీగల్ వాలంటీర్స్ విధులు గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉత్తరయ్య అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ రఘు పాల్గొన్నారు.

# బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా యం.డి.అక్బర్ భాషా

**- మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు యం.డి. ఖలీల్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 17 (నిజం చెపుతాం)మంగళవారం రోజు బీజేపీ జిల్లా కార్యాలయం లో జరిగిన ఒక సమావేశంలో ఖిల్లా ఘనపురం మండలం ఆగారం గ్రామానికి చెందిన యం.డి. అక్బర్ బాషా ను బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించి నియామక పత్రాన్ని జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు యం.డి. ఖలీల్ అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి ఖలీల్ మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి అందర్నీ కలుపుకుపోతూ బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేయడం జరిగింది.జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన అక్బర్ పాషా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ఇచ్చినందుకు స్వార్థం లేకుండా కులమతాలకు అతీతంగా రాష్ట్ర జిల్లా పార్టీ పిలుపుమేరకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ పార్టీ విస్తరణకు కృషి చేస్తారని పేర్కొన్నారుకార్యక్రమంలో జిల్లా కోశాధికారి బాసెట్టి శ్రీనివాసులు, జిల్లా ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి కాటమోని కృష్ణ గౌడ్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్, మరియు ఆగారం గ్రామం నుండి మండల కమిట

# దండోరా జెండా అణగారిన వర్గాలకు అండ

**- కొమ్ము చెన్నకేశవులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 17 (నిజం చెపుతాం)78 యేండ్ల స్వతంత్ర భారతదేశంలో 30 ఏళ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని, ఈ ముప్పై ఏళ్ల కాలంలో దండోరా జెండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుల కొమ్ముచెన్నకేశవులు మాదిగ అన్నారు.మంగళవారం నాడు చిన్నమందడి ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు వడ్డేమాన్ మధు అధ్యక్షతనలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ పాల్గొని మాట్లాడుతూభారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డును పొందిన మందకృష్ణ మాదిగ గారికి ఈనెల 19న హైదరాబాద్ లోని నాగోల్ లో గల శుభం గార్డెన్ లో వికలాంగుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఘన సన్మానం చేయబోతున్నామని వికలాంగుల పెన్షన్ దారులు కదిలి రావాలని వి హెచ్ పి ఎస్ నాయకులు ఏకం చేసి పంపాలని ఎమ్మార్పీఎస్ నాయకులకు పిలుపు ఇవ్వడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికిభూమి పూజ

ఏదుల మండలం రిపోర్టర్ జూన్ 17 (నిజం చెపుతాం)పేదింటి కల నెరవేర్చిన మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి కి ప్రతేక ధన్యవాదములు తెలియజేసిన చెన్నారం గ్రామ ప్రజలు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెన్నారం గ్రామం ఎదుల మండలం బండారు బాలమ్మ,బైని శంకరమ్మ,ఇంటి నిర్మాణం కోసం ఏఈ శ్రీనివాసులు గ్రామ సెక్రెటరీ,చంద్రశేఖర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎం.పర్వతాలు జంగం రత్నమ్మ,బాలమ్మ కోడిగంటి రాంచందర్ బందెల లక్ష్మి ముగ్గు పోయడం జరిగింది. గ్రామం లో 29 మంది ఇండ్లుకు ప్రొసీడింగ్ రావడం సంతోషంగా ఉంది అనీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తెలిపారు. ఒకొక్కరికి ఐదు లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరుగుతుంది అనీ తెలిపారు.ఈ కార్యక్రమం గ్రామ కమిటీ అధ్యక్షులు బందేల



శ్రీనివాస్ రెడ్డి, గుంటి సురేందర్, బంకల శాంతయ్య, కిల్లే బిరయ్య, జంగం రాములు, బంకల గిరి, బంకల కురుమయ్య, తోగారి వెంకటమ్మ, బండారు కరుణాకర్, కొడిగంటి రామచందర్. పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ సమావేశన్ని విజయవంతం చేద్దాం

తలమడుగు (నిజం చెపుతాం ప్రతినిధి) జూన్ 17 : రేపు జరుగబోయే ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ సమీక్షా సమావేశంను విజయవంతం చేయాలి అని బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి తెలిపారు బుధవారం మధ్యాహ్నం ఆదిలాబాద్ పట్టణ కేంద్రంలో గలవజ్రా బంకెట్ హాల్ కలెక్టర్ చౌక్ నందు జరిగే యువజన కాంగ్రెస్ కమిటీ జిల్లా



స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందాని ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా యువజన కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి హాజరు కావడం జరుగుతుంది అని అందువల్ల బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ శ్రేణులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు

# ఇదే కదా రైతు రాజ్యం...

### - వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 17 (నిజం చెపుతాం)కేవలం ఏడాదిన్నర వ్యవధిలో(18 నెలల్లో) ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతుల సంక్షేమానికి రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసి రికార్డు నెలకొల్పింది.దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత తక్కువ కాలంలో ఇంత పెద్ద మొత్తం ఖర్చు చేసిన దాఖలాలు లేవు.రాష్ట్ర బడ్జెట్లో అత్యధిక వాటాను రైతుల సంక్షేమం, రైతు కుటుంబాల అభ్యున్నతికి ఖర్చు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుఉంది.పంట రుణమాఫీ 5. 20,616 కోట్లు.రైతు భరోసా5. 12, 682 కోట్లు.రైతు భరోసా వానాకాలం5. 8675కోట్లు.వ్యవసాయానికి ఉచిత విద్యుత్ 5. 16,691 కోట్లుధాన్యం కొనుగోళ్లు, సన్నాల బోనస్5. 43,




835కోట్లు.రైతు బీమా5. 1, 455కోట్లు.పంటల బీమా5. 1, 300 కోట్లు.మొత్తం...1,05,254 కోట్లు
ఇది రైతు ప్రభుత్వం.

# కాకినాడ ఐడిఎ మరియు ఆధ్వర్యంలో ప్రపంచ ఎడారికరణ మరియు కరువు నివారణ దినోత్సవం

కాకినాడ, జూన్ 17 (నిజం ప్రతినిధి):స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల వద్ద ఉన్న స్థలం లో కాకినాడ ఐడిఎ మరియు ఆదిత్య కళాశాల ఎన్ ఎస్ ఎస్ శాఖ ల ఆధ్వర్యాన పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా. అడ్డాల మాట్లాడుతూ,ఎడారీకరణ మరియు కరువును ఎదుర్కొనే ప్రపంచ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 17న జరుపుకుంటారని అన్నారు. ఈ రోజుని ఎడారీకరణ మరియు కరువుకు సంబంధించిన సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించి,పచ్చదనం పెంపుదల పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.ఆదిత్య కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ నాయుడు మాట్లాడుతూ,ఆరోగ్యకరమైన భూమి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు ఆధారం అని, ప్రపంచ జిడిపిలో సగానికి పైగా ప్రకృతిపై ఆధారపడి ఉంటుందని అయినప్పటికీ మనం ఈ సహజ మూలధనాన్ని క్షీణింపజేస్తున్నామని,ప్రతి నిమిషం, భూమి క్షీణత కారణంగా వేల ఎకరాల భూమిని కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తం చేసారు దీని వలన జీవవైవిధ్య నష్టం, కరువు ప్రమాదం



పెరగడం మరియు సమాజాలు స్థానభ్రంశం చెందుతాయని అన్నారు. దీని ప్రభావాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయి – ఆహార ధరలు పెరగడం నుండి అస్థిరత మరియు వలసల వరకు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య కళాశాల ఎన్ ఎస్ ఎస్ కోఆర్డీనేటర్ తేజేశ్వరరావు, కాకినాడ ఐడిఎ సభ్యులు , విద్యార్థులు ,పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదువుకోవాలి..

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.రజని

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 17 (నిజం చెపుతాం)మంగళవారం వనపర్తి జిల్లాలోని చిట్యాల గ్రామం వద్ద ఉన్న చేయూత ఆశ్రమాన్ని సీనియర్ సివిల్ జడ్జ్ వి. రజని సందర్శించి ఆశ్రమంలో ఉన్న విద్యార్థులకు, నిరాశ్రయులకు కల్పించిన సౌకర్యాలను వీక్షించి ఆశ్రమ నిర్వాహకులకు సలహాలు సూచనలను ఇచ్చారు.



# పర్మినెంట్ అయినా చేయండి -ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినా అమలు చేయండి






### - ఎన్నికల హామీల వాగ్దానాల్లో లేని ఆంక్షలు పథకాల అమల్లో ఎందుకు

కాకినాడ,జూన్17 (నిజం ప్రతినిధి):ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ కాకినాడ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావుఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కాకినాడలో స్థానిక కాకినాడ మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు చేయాలని నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పాల్గొన్నారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు,కాకినాడ స్పెషల్ సానిటేషన్ ,టాయిలెట్ వర్కర్స్, బ్యాంక్స్,స్కూల్స్, పార్క్స్, కాలేజీలలో, ఎలక్ట్రిసిటీ, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, ఆర్టీసీ, తదితర రంగాల ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు తక్షణమే అమలు చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ అయినా చేయండి, ప్రభుత్వ సంక్షేమపథకాలు అయినా అమలు చేయండి, జీతాలైన పెంచండి అని అన్నారు. ఎన్నికల హామీల వాగ్దానాల్లో లేని ఆంక్షలు పథకాల అమల్లో ఎందుకు విధిస్తున్నారని, లబ్ధిదారుల సంఖ్య తగ్గించేందుకు ఇది కుట్రలో భాగమని ఆయన అన్నారు. స్మార్ట్ మీటర్లు బిగింపు కారణంగానే అందరికీ 300 యూనిట్లు విద్యుత్ బిల్లు పెరుగుతుందని, గ్రామీణ ఉపాధి హామీ కూలీలు కి, వ్యవసాయ కూలీలకు, తాపీ కూలీలకు, తదితర రంగాల కార్మికులందరికీ నెలసరి ఆదాయం 12 వేలకు మించి ఉంటుందని దీనిని కుంటి సాకగా చూపించి పథకాలు ఎగ్గొట్టడానికి నెలసరి ఆదాయం వంకలు చూపించడం సరికాదని అని అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా కుటుంబంలో ఉన్న తల్లుల చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందన పథకం అమలు చేయాలని ఆంక్షలు ఎత్తివేయాలని ఆయన అన్నారు. ధర్నా అనంతరం అడిషనల్ కమిషనర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సత్యనారాయణ, బంగారు రాజేష్, బొబ్బిలి ఈశ్వరరావు, నిమ్మకాయ ఈశ్వరరావు, కటారి సత్యనారాయణ, మణికంఠ, నక్క లక్ష్మణ్, సత్యనారాయణ, నక్క అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి లౌక్యకు నాట్య మయూరి అవార్డు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూన్ 17 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణానికి చెందిన చింతలపూడి నాగేంద్రబాబు. సరిత వారి కుమార్తె చింతలపూడి లౌక్య రాధిక స్కూల్ లో 5వ తరగతి చదువుతున్న లౌక్య నాట్యం పై మక్కువతో నాట్యం నేర్చుకొని గతంలో వరంగల్ హనుమకొండ జమ్మికుంట ప్రాంతాలలో ప్రోగ్రామ్స్ చేసి నాట్యం పై ఎన్నో అవార్డు అందుకొని ఉండగా హైదరాబాద్ లో తెలుగు కళా రత్నాల సంస్కృతి సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో హైదరాబాదులోని నిర్వహించిన జానపద కూచిపూడి నృత్య సంబరాల ప్రతిభ అవార్డుల క్రమంలో జాతీయ కవితా సమ్మేళన సినీ గీత విభావరి నిర్వహించిన సందర్భంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచిన చింతలపూడి లౌక్య ఈ సందర్భంగా లౌక్యను నాట్య మయూరి అవార్డు వరించింది ఈ అవార్డు ప్రముఖుల చేతుల మీదుగా అందజేసినారు చిన్నతనంలోనే నాట్యం పై వివిధ విభాగాలలో ప్రతిభ పుష్కరాలు అందుకోవడం చాలా సంతోషదాయకమని పట్టణ ప్రముఖులు మరియు మేధావులు కొనియాడారు రాబోయే రోజుల్లో చిన్నారి లౌక్య మరెన్నో అవార్డులు గెలుపొందాలని




తల్లిదండ్రులు చింతలపూడి నాగేంద్రబాబు. సరిత. లౌక్య చదువుకున్న స్కూలు రాధిక స్కూలు ప్రిన్సిపల్ మరియు గురువులు టీచర్స్ సిబ్బంది గ్రామ ప్రజలు.అభినందించి శుభాకాంక్షలు తెలియపరచారు.

# వ్యవసాయ రంగం లో డిజిటల్ విప్లవానికి నాంది ఫార్మర్ రిజిస్ట్రీ

తలమడుగు జూన్ 17( నిజం చెపుతాం ప్రతినిధి ): రైతుల సంక్షేమాన్ని మెరుగుపరచే దిశగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా యూనిఫైడ్ ఫార్మర్ రిజిస్ట్రీ అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది ఈ పథకం ద్వారా ప్రతి రైతుకు 14 అంకెలతో కూడిన ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయించనున్నారు. దీనిని యూనిట్ ఫార్మర్ ఐడీగా పిలుస్తారు వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని ఒకే చోట భద్రపరచడం, పాలసీ అమలును వేగవంతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం వ్యవసాయ రంగాన్ని డిజిటలిజ్ చెయ్యడమే సంకల్ప గా రైతులకు సంబదించిన మొత్తం సమాచారాన్ని ఈ పోర్టల్ లో నమోదు చెయ్యడం జరుగుతుంది కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందెందుకు రైతులందరికి ఐడి కార్డు నమోదు చెయ్యడం జరుగుతుంది రైతు రిజిస్ట్రేషన్ అనేది కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి మరియు ఇతర వ్యవసాయ సంక్షేమ పథకాలలో భాగం కావడానికి రైతుల కోసం ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను జారీ చేసే ప్రక్రియ. ఈ రిజిస్ట్రేషన్ లో రైతుల వివరాలు, భూమి వివరాలు ఉంటాయి. ఈ సంఖ్యను ఆధార్ కార్డుతో అనుసంధానం చేస్తారు రైతులు ఆధార్ కార్డు పట్టాదార్ పాసుబుక్ మొబైల్ నెంబర్ తప్పనిసరి గా అవసరం



రైతుల వివరాలు నమోదు లో భాగంగా ఓటీపీ లు ఎంట్రీ చెయ్యడం జరుగుతుంది రైతుల సమగ్ర సమాచారం ఒకే క్లిక్ తో అందుబాటులో వస్తుంది 11 అంకెల సంఖ్య ను ఎంటర్ చెయ్యగానే రైతు పేరు ఊరు సర్వే నెంబర్ భూమి విస్తీర్ణం భూమి సారం పండించే పంటలు రైతు గల అప్పులు అలాగే పీఎం సమ్మాన్ నిధి వివరాలు అందుబాటులో వస్తాయి వాతావరణం గురించి పలు సూచనలు చేస్తూ రైతులను జాగ్రత్త పరుస్తుంది

# ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సక్రమంగా ఉండేలా చర్యలు

కాకినాడ, జూన్ 17 (నిజం ప్రతినిధి):జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్తు సదుపాయాలు సక్రమంగా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. పాఠశాల విద్యాశాఖ, జిల్లా పరిషత్, డ్వామా, పంచాయతీ, పాడా శాఖల అధికారులతో కలిసి పాఠశాలల్లో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, తాగు నీరు, కాంపౌండ్ వాల్ నిర్మాణం, న్యూట్రిన్ గార్డెన్లు పెంపకం, ఫెన్సింగ్ ఏర్పాటు, క్రీడామైదానాలు నిర్వాహణ, యోగాంధ్రా తదితర అంశాలపై అన్ని మండలాల ఎంపీడవోలు మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అన్ని తరగతి గదులలో విద్యుత్తు సదుపాయం అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో తాగునీరుకు ఉపయోగించే ట్యాంకులను శుభ్రం చేయించి, సురక్షితమైన తాగునీరు అందించాలని ఆయన తెలిపారు. మరుగుదొడ్లులో సక్రమంగా నీరు అందుబాటులో ఉండేలా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణంలో నూట్రిన్ గార్డెన్ పెంపకానికి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. న్యూట్రీన్ గార్డెన్ కు రక్షణ కల్పించే విధంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయించాలన్నారు. అన్నిచోట్ల కాంపౌండ్ వాల్ ఉండేలా చూడాలన్నారు. ఆయా పాఠశాలలో




అదనపు తరగతి గదులు నిర్మాణ పనులు, మరమ్మతుల నిమిత్తం పాఠశాల గదులలో వేసిన మెటీరియల్స్ ను వెంటనే తొలగించి శుభ్రం చేయించాలని, పాఠశాల క్రీడా మైదానాలను విద్యార్థులు వినియోగించుకునేందుకు అణువుగా శుభ్రం చేయించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్వో జె.వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, పాడా పీడీ చైత్ర వర్షిణి, డీపీవో వి.రవికుమార్, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, అన్ని మండలాల ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం తగదు




**- జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్**
**- తల్లికి వందనం పథకం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు మేలు**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 17 :- కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో మొదటి దశలోనే తల్లికి వందనం పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చిందన్నారు. గత పాలనలో ఈ పథకం కేవలం 42 లక్షల మందికి మాత్రమే పరిమితమైందని, ఇప్పుడున్న ప్రభుత్వ హస్తక్షేపంతో ప్రతి విద్యార్థికి మేలు జరుగుతున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతిపక్ష వైకాపా నాయకులు బాధ్యతారహితంగా దుష్ప్రచారం చేస్తూ ప్రజల అవగాహనను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ప్రజలు ఇప్పటికే వారి అసత్య ప్రచారాన్ని తిరస్కరిస్తున్నారు," అన్నారు. జగన్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం అనే భావనలు లేకుండా, విధ్వంసం, అక్రమాలు, అన్యాయాలే కొనసాగించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఏడాదిలోపే రోడ్ల నిర్మాణం, సంక్షేమ పథకాల అమలుతో అభివృద్ధి కార్యక్రమాలను బలోపేతం చేశారని తెలిపారు. అమరావతి విధ్వంసం, ప్రజా వేదిక కూల్చివేత వంటి చర్యలు అప్పటి ప్రభుత్వానికి ప్రజా వ్యతిరేకతను తెచ్చిపెట్టినాయని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలను వరుసగా ప్రవేశపెడుతున్నామని చెప్పారురాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ప్రధాని నరేంద్ర మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మరియు ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులు సమన్వయంగా కృషి చేస్తున్నారనిలిలి ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పెంకే శ్రీనివాస బాబా, చప్పిడి వెంకటేశ్వరరావు, ఉంగరాల బూరిబాబు, ఎండి జహీరుద్దీన్ జిలానీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమాన్ని వెనకబడనివ్వం.. అభివృద్ధిని ఆగనివ్వం..

**- ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం..**
**- రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నం..**
**- రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది..**
**- చెన్నాపూర్ లో సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం, మంజూరునగర్, నవాబుపేట, ధర్మారావుపేట సబ్ స్టేషన్ల నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పరిశ్రమలు మరియు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు..**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 17: ప్రజా ప్రభుత్వంలో సంక్షేమాన్ని వెనకబడనివ్వం.. అభివృద్ధిని ఆగనివ్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామంలో నూతనంగా రూ. 140 లక్షలతో నిర్మించిన సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం మొరంచపల్లి నుండి మంజూరునగర్ వరకు వరకు సాగిన పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించగా, ఈ ర్యాలీలో అతిథులు ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం మంజూరునగర్లో నవాబుపేట, ధర్మారావుపేట, మంజూరునగర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని అన్నారు. రూ. 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నామని తెలిపారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి, కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఏడాదిన్నర కాలంలో 57వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం, మరో 30 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయబోతున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాన్ని తీసుకువచ్చామన్నారు. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసిందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం రూ. 21,500 కోట్లు ఖర్చు చేసామన్నారు. రూ. 13 వేల కోట్లు



ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతి నెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో సగభాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందన్నారు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలల్లో పెద్ద సంఖ్యలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ ..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 17 :-జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్తు సదుపాయాలు సక్రమంగా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. పాఠశాల విద్యాశాఖ, జిల్లా పరిషత్, డ్వామా, పంచాయతీ, పాడా శాఖల అధికారులతో కలిసి పాఠశాలల్లో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, తాగు నీరు, కాంపౌండ్ వాల్ నిర్మాణం, న్యూట్రిన్ గార్డెన్లు పెంపకం, ఫెన్సింగ్ ఏర్పాటు, క్రీడామైదానాలు నిర్వాహణ, యోగాంధ్రా తదితర అంశాలపై అన్ని మండలాల ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అన్ని తరగతి గదులలో విద్యుత్తు సదుపాయం అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో తాగునీరుకు ఉపయోగించే ట్యాంకులను శుభ్రం చేయించి, సురక్షితమైన తాగునీరు అందించాలని ఆయన తెలిపారు. మరుగుదొడ్లులో సక్రమంగా నీరు అందుబాటులో ఉండేలా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణంలో నూట్రిన్ గార్డెన్ పెంపకానికి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. న్యూట్రీన్ గార్డెన్ కు రక్షణ కల్పించే విధంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయించాలన్నారు. అన్నిచోట్ల కాంపౌండ్ వాల్ ఉండేలా చూడాలన్నారు. ఆయా పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మాణ పనులు, మరమ్మతుల నిమిత్తం పాఠశాల గదులలో వేసిన మెటీరియల్స్ ను వెంటనే తొలగించి శుభ్రం చేయించాలని, పాఠశాల క్రీడా మైదానాలను విద్యార్థులు వినియోగించుకునేందుకు అణువుగా శుభ్రం చేయించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్వో జె.వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, పాడా పీడీ చైత్ర వర్షిణి, డీపీవో వి.రవికుమార్,




డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, అన్ని మండలాల ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకను కలిసిన ముప్పిడి సైదులు గౌడ్

చౌటుప్పల్,జూన్17 (నిజం చెపుతాం): రాష్ట్ర కార్మిక యువజన మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి సైదులు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం హైదరాబాదులోని వారి నివాసంలో కలిశారు. ఇటీవల వివేక్ మంత్రిగా



ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సైదులు గౌడ్ శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉండాడి సత్యనారాయణ, శామకూర రాజయ్యలు ఉన్నారు.

# సమస్యలపై అడిగితే 'అన్నలు' అంటున్నారు: ఆర్ నారాయణమూర్తి

ప్రశ్నించే వారిని నక్సలైట్లుగా ముద్ర వేయడం సరికాదని, సమస్యలపై గళమెత్తేవారిని 'అన్నలు' అంటూ నిందిస్తున్నారని, తప్పులు చేసినా మౌనంగా ఉండేవారిని ఏమీ అనడం లేదని ప్రముఖ సినీ నటుడు ఆర్. నారాయణమూర్తి అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి, మావోయిస్టు సంఘాల నేతలతో చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'ను నిలిపివేసి మావోయిస్టులతో శాంతియుత చర్చలు ప్రారంభించాలని కోరుతూ కమ్యూనిస్ట్ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నాడు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్‌లో మహాధర్నా జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు నాయకులు, హక్కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ నిరసనలో తెలంగాణ జనసమితి అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, "ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారు. అడవుల నుంచి వారిని తరిమివేసి, విలువైన అటవీ వనరులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ ఆపరేషన్ చేపట్టింది" అని ఆరోపించారు. ఆదివాసీల హక్కులను కాలరాస్తూ, వారి జీవనాధారాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలను తక్షణమే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రతి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం చూపాలి...

**- జిల్లా కలెక్టర్ శన్మోహన్ సగిలి "**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూన్ 17:-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీ అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం చూపాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) లో వచ్చిన దరఖాస్తులు పరిష్కారం పై శాఖల వారీగా జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కోర్టు హాల్లో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 31, 641 దరఖాస్తులు రాగా అందులో 28,993 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, ఇంకా 1648 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని ఆయన అన్నారు. వీటిని కూడా సత్వరమే దరఖాస్తుదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని ఆయన సూచించారు. పి జి ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించడంలో రెండు రకాల లోపాలను గుర్తించడం జరిగిందని ఒకటి ప్రొసీజర్ లోపం, రెండు బిహేవియర్ లోపం, ప్రొసీజర్ లోపం అంటే లబ్ధిదారులు దరఖాస్తు చేసిన దగ్గర నుండి లబ్ధిదారునికి సమాచారం చేరవేయడం, అతనితో ఫోటో తీసుకోవడం, సమస్య గురించి సమీక్షించడం,





అతనికి తెలియజేయడం , ఆన్లైన్లో అప్లోడ్ చేయడం, ఫోటో అప్లోడ్ చేయడం తదితర విషయాలను ప్రొసీజర్ లోపాలు గా గుర్తించడం జరిగిందని , లబ్ధిదారులతో మాట్లాడే విధానం సమస్యలను పరిష్కారానికి దరఖాస్తుదారులతో ప్రవర్తించే విధానాన్ని బిహేవియర్ లాప్సిస్ గా గుర్తించడం జరిగిందని వీటిని అధికారులు గుర్తించి పి జి ఆర్ ఎస్ దరఖాస్తుదారులతో సంతృప్తి చెందే విధంగా దరఖాస్తులు పరిష్కరించాలని ఆయన సూచించారు. వచ్చే రెండు రోజులలో జిల్లా అధికారులు తమ కార్యాలయాల్లో సమావేశాలు నిర్వహించి సిబ్బందికి పిజిఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కారంలో తీసుకోవలసిన పద్ధతులపై వివరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పరిష్కారం అయిన పిజిఆర్ఎస్ దరఖాస్తులను జిల్లా స్థాయిలో ఫ్రీ ఆడిట్ చేయడం జరుగుతుందని ఇక్కడ గుర్తించిన లాభాలను సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వాటిని మరల రాష్ట్ర స్థాయిలో ఆడిట్ చేసి లోపాలను గుర్తించి సంబంధిత అధికారులకు మెమోలు జారీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎక్కువ మొత్తంలో లోపాలు గుర్తించిన శాఖలు జాగ్రత్త వహించాలని వీటిపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. రీ ఓపెన్ అయ్యే దరఖాస్తుల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె . వెంకట్రావు, పి జి ఆర్ ఎస్ జిల్లా నోడల్ అధికారి , డి ఎల్ డి ఓ వాసుదేవరావు , వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు , మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.